# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 1, అక్టోబర్ 2023 | 16 పేజీలు








## మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



16లో...

# అభ్యర్థుల ఖరారులో జాప్యం

## ఆశావాహుల్లో టెన్షన్

కసరత్తు చేస్తున్న రాజకీయ పక్షాలు

అక్టోబర్ 4న ఓటర్ల తుది జాబితా విడుదల



ప్రభాతవార్త సూర్యాపేట : మరో 15 రోజుల్లోపు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ సమీకరణలు, పరిస్థితులు గమనిస్తే నోటిఫికేషన్స్ విడుదల కానుంది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని రాజకీయ పక్షాలు నొక్కి వక్కానిస్తున్నాయి. సెప్టెంబర్ 19తో కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులు చేసుకునే గడువు కూడా ముగిసింది. అక్టోబర్ 4న ఓటర్ల తుది జాబితా ప్రకటించనున్నారు. ఈ మేరకు అధికారులు తుది ఓటర్ల జాబితాల్లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల అధికారులు జిల్లా స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌లు పలుసార్లు నిర్వహించి ఓటర్ల జాబితా రూపకల్పనలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకటికి రెండుసార్లు పరిశీలించి మార్పులుచేర్పుల విషయంలో తప్పులు దొర్లకుండా చూసి తుది జాబితాను ప్రకటిచాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు సమావేశాలు నిర్వహించి సూచనలు ఇచ్చారు.

2లో..

# రేపు జిల్లాకు మంత్రి కెటిఆర్

- నీలగిరి ప్రగతి పనులకు 2న ప్రారంభోత్సవాలు
- 1.164 కోట్లతో నల్లగొండ పట్టణంలో సుందరీకరణ



నల్లగొండటౌన్ ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్న గత ఎన్నికల హామీల అమలులో భాగంగా చేపట్టిన పనులు ప్రారంభోత్సవానికి మంత్రి కెటిఆర్ ఈనెల 2న సోమవారం నల్లగొండకు రాబోతున్నారు.

2లో...

## థర్మల్ ఆల్ట్రా మెగాపవర్ ప్లాంట్‌కు అనుమతులివ్వాలి

ఉచిత విద్యుత్ ప్రతిపక్షాలకు కంటగింపు

మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త సూర్యాపేట : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ ఆల్ట్రా మెగా పవర్‌ప్లాంట్‌కు అనుమతివ్వడంతో కేంద్రప్రభుత్వం చేస్తున్న జాప్యంపై రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

16లో...

మర్రిగూడ తహసీల్దార్ మహేందర్‌రెడ్డి

# ఇళ్లపై ఏసిబి దాడులు





- ఏకకాలంలో 15చోట్ల సోదాలు
- ఆదాయానికి మించి ఆస్తులు
- ట్రంకుపెట్టెల్లో భారీగా దొరికిన నగదు
- అవినీతి అనకొండను అదుపులోకి తీసుకున్న అధికారులు

మర్రిగూడ, ప్రభాతవార్త : మర్రిగూడ తహసీల్దార్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి ఇళ్లపై ఏకకాలంలో ఏసిబి దాడులు నిర్వహించారు. మహేందర్‌రెడ్డి గత నెలలో మర్రిగూడలో పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇక్కడకూడా అవకవతకలకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసిబి అధికారులు దాడులు చేయడం విశేషం.

2లో...

# అభ్యర్థుల ఖరారులో జాప్యం

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో జిల్లాస్థాయిలో అధికారయంత్రాంగం జరగబోయే సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నోటిఫికేషన్ వచ్చేనాటికి ఈవిఎంలు, ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. అక్టోబర్ 3 నుంచి 5 వరకు సెంట్రల్ ఎన్నికల కమిషన్ సభ్యులు రాష్ట్రంలో పర్యటించి సమావేశాలు నిర్వహించి నివేదికలు అందచేయనున్నారు. ఆ తరువాత నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ సభ్యులు వస్తున్న నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ అధిష్టానం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసింది. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారంలో దూసుకుపోతూ ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారం చేపట్టారు. కాని కాంగ్రెస్, బిజెపిలు మాత్రం నేటికీ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆశావాహుల్లో టెన్షన్ పెరుగుతోంది. కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించి సెంట్రల్ ఎన్నికల కమిటీకి పంపింది. దీంతో ఆశావాహులు ఢిల్లీలో మకాం వేసి టికెట్లకై ప్రయత్నిస్తున్నారు. సెప్టెంబర్ నెలాఖరులో 70 నుంచి 80 స్థానాల్లో పోటీ చేసేఅభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యులు ప్రకటించినప్పటికీ మరింత జాప్యం జరిగే అవకాశం కన్పిస్తుంది. వారం రోజుల్లో మొదటి జాబితా ప్రకటించి ఆ తరువాత రెండవ జాబితా ప్రకటిస్తామని పేర్కొనడంతో ఆశావాహులు మరికొంత సమయం వేచిచూడక తప్పడం లేదు. టికెట్ల ఖరారులో కాంగ్రెస్ అధిష్టానం జాప్యం చేస్తుండడంతో అసంతృప్తి వ్యక్తమవుతుంది. టికెట్లకై దరఖస్తు చేసుకున్న ఆశావాహులు కొందరు టికెట్లు రావనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. టికెట్లు రావని సిగ్నల్స్ అందుతున్న నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారిస్తున్నారు. అవసరమైతే పార్టీని కూడా వీడేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఎంతో మంది కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పార్టీని వీడి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. అధికార పార్టీ నుంచి కూడా కొందరు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కాంగ్రెస్ క్యాడర్ చేజారిపోతున్న అధిష్టానం నేటికీ టికెట్లు ఖరారు చేయకపోవడంతో పలువురు ఆశావాహులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి అభ్యర్థులను ఖరారు చేస్తే బాగుంటుందని ఆలస్యమైతే ఒక్కసారిగా ఏర్పడే అసమ్మతిని బుజ్జగించడం కష్టమవుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులు ప్రజలకు ఆశాజనకంగా ఉన్నప్పటికీ టికెట్ల ఖరారులో జాప్యం ఆశావాహుల్లో అసంతృప్తిని పెంచుతుంది. గ్యారంటీ కార్డులను ఇంటింటికి ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ సఫలీకృతమైంది. రాష్ట్రంలో పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నందున అభ్యర్థులు ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే పోటీ చేసే అభ్యర్థుల పేర్లను వెంటనే ప్రకటించాలంటున్నారు. కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ కూడాగట్టి పోటీనిచ్చే అభ్యర్థులకు టికెట్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తుంది. ఒకే కుటుంబంలో ఇద్దరికి టికెట్లు ఇచ్చే విషయంలో కసరత్తు కొనసాగుతుంది. ఇదిలా ఉండగా బిజెపి అధిష్టానం కూడా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను నేటికీ ఖరారు చేయలేదు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి ప్రకటిస్తామని పేర్కొన్నారు. నేటికీ ఖరారు కాకపోవడంతో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. బిజెపిలో కూడా పెద్ద ఎత్తున దరఖాస్తులు పెట్టుకున్నారు . బిజెపి సంట్రల్ ఎన్నికల కమిటీ కూడా టికెట్ల ఖరారుకు కసరత్తు చేస్తుంది. నేటికీ కొలిక్కి రాలేదు. దీంతో ఆశావాహులు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. టికెట్లు రావని భావిస్తున్న వారు మాత్రం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడంలో నిమగ్నమయ్యారు. బిజెపి క్యాడర్ పట్టణాల్లో బలంగానే ఉంది. సమర్థవంతమైన నాయకులు ఎన్నికల్లో ఉపయోగించుకుంటే ప్రయోజనం కలగనఉంది. ఇదిలా ఉండగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అక్టోబర్ 1న పాలమూరు, 3న ఇందూరులో పర్యటించి అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. రాష్ట్ర బిజెపి నాయకత్వం అంతా మోదీ పర్యటన విజయవంతంపై దృష్టి సారించారు. దీంతో మరో వారం రోజుల తర్వాతే బిజెపి ఎన్నికల్లో పోటీ చేసేఅభ్యర్థులను ఖరారు చేయనుంది. ప్రధానమంత్రి మోదీ పర్యటన పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపనుంది. పార్టీ బలంగా ఉన్న చోట గెలుపు గుర్రాలనే బరిలో దింపేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించి కసరత్తు చేస్తుంది. అదే విధంగా వామపక్షాలైన సిపిఎం, సిపిఐ, తెలంగాణ జనసమతి ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదు. ఆయా పార్టీలు కూడా అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యారు. కాంగ్రెస్ తో పొత్తు విషయమై ఏకాభిప్రాయం కుదరలేదు. వామపక్షాలు, తెలంగాణ జనసమితి కూడా అభ్యర్థులను ప్రకటించేందుకు మరింత సమయం తీసుకోనుంది. ఏది ఏమైనప్పటికీ పొలిటికల్ హీట్ రోజురోజుకు పెరుగుతుంది.

## మర్రిగూడ తహసీల్దార్ మహేందర్‌రెడ్డి ఆస్తులపై ఏసిబి దాడులు

మొదటి పేజీ తరువాయి

హైద్రాబాద్‌లోని ఆయన ఇంటివద్ద అధికారులకు కట్టలకొద్ది నోట్ల కట్టలు ఒక ట్రంక్‌పెట్టెలో రెండు కోట్లకు పైగా నగదు, కిలోలకొద్ది బంగారం లభ్యం అయ్యింది. మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో సైతం అధికారులు సోదాలు నిర్వహించారు. కంప్యూటర్లను పూర్తి స్థాయిలో పరిశీలించారు. తహసీల్దార్ మహేందర్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలం ఎలిమినేడు సొంత గ్రామం. ఆయన రంగారెడ్డిజిల్లా కడ్తాల్ మండలంలో డిప్యూటి తహసీల్దార్‌గా ,కందుకూరు మండలంలో తహసీల్దార్‌గా పనిచేసి నల్లగొండ జిల్లా మర్రిగూడ రెవెన్యూ కార్యాలయానికి ఇటీవల బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆయన హైద్రాబాద్ బిఎన్‌రెడ్డిలో నివాసం ఉంటున్నారు. మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సోదాలలో ముగ్గురు ఏసిబి అధికారులు, డిప్యూటి తహసీల్దార్ తారకరామన్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయనను వనస్థలిపురంలోగల హస్తినాపురం ఇంటివద్దనుండి వైద్యపరీక్షల నిమిత్తం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు.

## సమన్యాయం సత్వర న్యాయం.. ఇదే లోక్ అదాలత్ ధ్యేయం..



– ప్రజలు లోక్ అదాలత్‌పై అవగాహన కలిగి ఉండాలి

– హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్.పి.సామ్ కోషి

భువనగిరి ప్రభాతవార్త : లోక్ అదాలత్‌పై అవగాహన కలిగిస్తూ వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించి లోక్ అదాలత్ వేదికను విస్తృత పరిచే కృషిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.సామ్ కోషి భువనగిరి జిల్లా కోర్టు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి జస్టిస్ పి.సామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని న్యాయమూర్తులు, ప్రభుత్వ అధికారలు, పోలీస్ అధికారులతో న్యాయవాద ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్‌లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి, వివిధ కోర్టులలో ఉన్నటువంటి పెండింగ్ సివిల్, క్రిమినల్, ప్రి లిటిగెషన్ కేసులను సత్వరంగా పరిష్కరించి తద్వారా కక్షిదారులు వారి సమయాన్ని, డబ్బును ఆదా చేసుకొని కుటుంబ ప్రగతికి తోడ్పడే అవకాశం ఉన్నదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు రాజేష్ చంద్ర, పలువురు న్యాయమూర్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ.. వివాదాల పరిష్కారముల కోసం మధ్యవర్తిత్వం ఒక ఉత్తమ వేదిక అని, అందుకోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ లోక్ అదాలత్‌లలో వివాదాల పరిష్కారము జరగటం వలన సంఘంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని, పోలీసు వ్యవస్థ న్యాయ వ్యవస్థ తీవ్రమైన నేరాల మీద ఎక్కువగా సమయాన్ని కేటాయించి తద్వారా త్వరితగతిన విచారణ పూర్తి చేసి కేసుల త్వరిత పరిష్కారం చేకూర్చేటువంటి అవకాశం ఉంటుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు త్వరలోనే మధ్యవర్తిత్వ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లలో పోలీసు వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, బ్యాంకింగ్ వ్యవస్థ, బిఎస్ఎన్ఎల్ వ్యవస్థలలో ప్రి లిటిగెషనన కేసుల ద్వారా కోర్టు ముందకు రాకముందే వాజ్యాలను ఒకే దఫాలో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవచ్చుని, వచ్చే డిసెంబర్ 9వ తేదీన జరిగేటువంటి జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసులను పర్కిరించే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం, న్యాయవాదులు అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు కృషి చేయాలని, దీనికై న్యాయ సేవా సంస్థలకు తగిన సహకారం అందజేయాలని కోరారు. కార్యాక్రమానికి ముందు భువనగిరి కోర్టు ప్రాంగణంలో మొక్కను నాటారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎస్.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాయ సేవా అధికార సంస్థ చట్టం ప్రజలకు చేరువలో ఉండి అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం, న్యాయ విజ్ఞానం అందిస్తుందని అన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను పరిష్కరించడంలో పోలీసు యంత్రాంగం న్యాయవాదులు, జిల్లా యంత్రాంగం పూర్తి సహకారాన్ని అందజేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.మారుతీ దేవి మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పాత కేసులు పరిష్కరించడంలో, రాజీకి ఆమోదయోగ్యమైనటువంటి అన్ని కేసులను కూడా పరిష్కరించి తద్వారా ఈ జిల్లా ఉన్నతికి జిల్లాలోని న్యాయమూరుత్లఉ, న్యాయవాదులు కృషి చేస్తున్నారని తెలిపారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించబడడం ఒకరకంగా రాజ్యాంగ వ్యవస్థను పటిష్ట పరిచినట్లే అని తెలిపారు. అందరూ రాజ్యాంగ బద్ధులై ఉండాలని, వారే నిజమైన పౌరులుగా వెలుగొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.మురళి మోహన్ వందన సమర్పణ చేశారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జీ కే.దశరథ రామయ్య ప్రనధాన జూనియన్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు , అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, వర్చువల్ విధనం ద్వారా రామన్నపేట న్యాయమూర్తులు రపదీప్, చందన, ఆలేరు న్యాయమూర్తి సుమలత, చౌటుప్పల్ న్యాయమూర్తి మహతి వైష్ణవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి.శ్రీనివాసరెడ్డి, దామోదర్ రెడ్డి, పి.ఎస్.సత్యనారాయణ, ప్రభుత్వ న్యాయవాదులు బి.కేశవరెడ్డి, బాబురావు, న్యాయవాదుల సంఘం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# థర్మల్ ఆల్ట్రా మెగాపవర్ ప్లాంట్‌కు అనుమతులివ్వాలి

సూర్యాపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెగాపవర్ ప్లాంట్‌కు కేంద్రప్రభుత్వం వెంటనే అనుమతిలివ్వాలని ఆయనడిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ ప్రతిపక్షాలకు కంటగింపుగా మారిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి ఎప్పుడు వచ్చినా మొండిచేతులే చూపుతున్నారన్నారు. పవర్‌ప్లాంట్ నిర్మాణం పూర్తయినప్పటికీ అనుమతులు రానందున ప్రధాన మోదీ జోక్యం చేసుకోవాలన్నారు. యాదాద్రి ప్లాంట్‌పై కుట్రలు తెలంగాణ ప్రజలకు జరుగుతున్న కుట్రలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యప్రచారాన్ని మంత్రి ఖండించారు. రాష్ట్రంలో మోదీ అడుగుపెట్టే ముందు ఆదేశాలు ఇచ్చి రావాలన్నారు. అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు ప్రోత్సాహించాల్సింది పోయి ఆటంకాలు కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర రైతాంగానికి గుండెకాయగా మారుతుందని యాదాద్రి ప్లాంట్‌పై కుట్రలు చేస్తున్నారన్నారు.

## డిస్ట్రిక్ట్ గవర్నర్స్ అడ్వైజరీ కమిటి మీటింగ్




**నకిరేకల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** లయన్స్ ఇంటర్నేషనల్‌లో డిస్ట్రిక్ట్ 320ఈ రీజియన్ 5 జోన్ 3జోన్ చైర్ పర్సన్ లయన్ రావిరాల అశోక్ శనివారం 9.30ని.లకు డిస్ట్రిక్ట్ గవర్నర్స్ అడ్వైజరీ కమిటి మీటింగ్ లయన్స్‌క్లబ్ నకిరేకల్,లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ నవ్య, లయన్స్‌క్లబ్‌ఆఫ్ నకిరేకల్ సెంటినీయల్ లయన్స్ క్లబ్ శాలిగౌరారం క్లబ్‌లతో నకిరేకల్ చారిటబుల్ ట్రస్ట్ తాటికల్ రోడ్డు నకిరేకల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ రావిరాల అశోక్ మాట్లాడుతూ ఈ సంవత్సరము చేయవలసిన కార్యక్రమాలు ఏవిధంగా చేయాలో అలాగే ఈమూడు నెలల కాలంలో చేసిన సేవా కార్యక్రమాలు వివరాలు అన్ని క్లబ్‌ల ప్రసిడెంట్ తెలుసుకొని ఇకముందు జరగబోయే తొమ్మిది నెలల కాలంలో పలు సేవా కార్యక్రమాలు, పర్మినెంట్ ప్రాజెక్టులు మరియు కొత్త మెంబర్‌లు పెంచుతూ లయన్స్‌ఇంటర్నేషనల్‌కు ఉన్నతిని పెంచాలని జోన్ పర్సన్ తెలిపినారు. ఇట్టికార్యక్రమానికి లయన్స్‌క్లబ్ నకిరేకల్ అధ్యక్షులు ఉప్పల వెంకటరమణ, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినీయల్ అధ్యక్షులు వంటపాక సోమేష్,కోశాధికారి కందాల ప్రేమనాథన్‌రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ నవ్య అధ్యక్షురాలు కందాల శోభారెడ్డి,ప్రధాన కార్యదర్శి నెమరుగొమ్ముల రమాదేవి, లయన్స్ క్లబ్ శాలిగౌరారం కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, డిస్ట్రిక్‌కమిటి చైర్మన్‌లు బొల్లం శోభా కృష్ణమూర్తి,రామ్మోహన్ లైన్స్‌క్లబ్ నకిరేకల్ ఉపాధ్యాక్షుడు నెమరు గొమ్ముల సూర్యచంద్రరావు మరియు క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలి : ధైద రవీందర్

రామన్నపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీపీసీసీ కార్యదర్శి ధైద రవీందర్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 20రోజులుగా చేస్తున్న సమ్మెకు ఆయన పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. మద్దతుగా సమ్మె ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేశ్, నర్సి రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి,గుండాల సతీష్‌గౌడ్, నర్సింహ, బిక్షం, దుర్గయ్య, కృష్ణ, యం.డి.యూసుఫ్, చనగోని రాజశేఖర్‌గౌడ్,పందిరి సతీష్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 30:*

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రం పోడు మండల మండలం కోప్పోలు, తానేదార్‌పల్లి, పల్లెపాడు, మైలాపురం, జిన్నాయిచింత , వెలమెనిగూడెం, కొతలాపురం గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ్, గజ్జల చెన్నారెడ్డి, అవుల వెంకన్న, పోలేని ముత్యాలు, దైద శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణగౌడ్, చిలకరాజు అంజయ్య, కామెర్ల నర్సింహా, బద్రి యాదయ్య, సైదులు, రాములు, శ్రీను, బాలరాజు, వేణుగోపాల్, వెంకటేష్, సతీష్, సైదులు, యాదగిరి, అంజయ్య, బోన శంకర్‌రావు, శ్రీను, నాగరాజు, యాదగిరి, యాదయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కార్యాయలంలో మెడికల్ క్యాంప్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 30:*




హాలియా మున్సిపాలిటీ ప్రాంగణంలో ఇండియన్ స్వచ్చత లీగ్ ఐఎస్ఎల్-2.0 2023 స్వచ్చత హై సేవ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి హెల్త్ చెకప్‌లను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, మున్సిపాల్ మేనేజర్ రషీద్, ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ రవికుమార్, మున్సిపాల్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతను మోసం చేస్తున్న పాలకులు - పోకల

*గరిడేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



యువతకు ఉపాధి కల్పించడంలో మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల పోకల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని గానుగబండ గ్రామంలో శనివారం జరిగిన ఏఐవైఎఫ్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడి నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను తీసివేసిన ఘనత మోదికే దక్కుతుందన్నారు. కేవలం మత విద్వేషాలను సృష్టించి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని యువత ప్రాణాలకు తెగించి పోరాడటమే కాకుండ ఎంతో మంది ఆత్మబలిదానా లు చేసుకుని రాష్టాన్ని సాధించుకుంటే వారిని నిండా ముంచిన చరిత్ర కెసిఆర్‌కు దక్కిందన్నారు. రాష్ట్రంలో రెండవ సారి అధికారంలోకి రావటానికి ముందు ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, నిరోద్యుగుల అందరికి నెలకు మూడువేల రూపాయలను ప్రభుత్వమే నిరుద్యోగ భృతికింద అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 5సంవత్సరాలు అవుతున్నప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగులను మోసం చేయటంలో కెసిఆర్‌ను మించిన వారు మరొకరులేరని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా పంగ సైదులు, మెండె లింగరాజుతో పాటు 15మంది కమిటి సభ్యులతో నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. సోషల్ మీడియా కన్వీనర్‌గా షేక హాలీం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, బుగిగెబోయిన నారీ, ఈద గోపి, పవన్, జొన్నలగడ్డ నరేష్, లింగం నితిన్, షేక్ ఖాసిం సాహెబ్, ఈద మధు, షేక్ ఖాసిం, జానపాటి శ్రీను, ఈద నవీన్, కు ర్రు లింగరాజు, సోమయ్య, నాగేంద్రబాబు, నవీన్, పృధ్వీ రహీం, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ఇచ్చిన హామీని అమలు చేయాలని దడవాయిల వినతి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 30:*



దడవాయిలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని సీఎం కేసీఅర్ తెలంగాణ ఉద్యమంలో ఇచ్చిన హామీని అమలు పరచాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర దడవాయి యూనియన్ అధ్వర్యంలో శనివారం వరంగల్ జాయింట్ డైరెక్టర్ మల్లేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా దడవాయి సంఘం రాష్ట్ర సెక్రటరీ అప్పన్న కృష్ణ, కేసముద్రం నాయకులు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇనాంలో స్కిల్ వర్కర్‌గా పని చేస్తున్న దడవాయిలను ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దడవాయి సంఘం జిల్లా నాయకులు చాపల వెంకన్న, పొదిల వెంకన్న, అంజిరెడ్డి, రమేష్, రావులపాటి వెంకన్న, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

*బీబీనగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సూర్యాపేట జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన తకుక్కాని లింగారెడ్డి-అనుసూయల పేరిట వారి కుమార్తె అర్థ గీతారెడ్డి-వెంకట్‌రెడ్డిలు ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.లక్షను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు చెరుకు అచ్చయ్యగౌడ్, ధర్మకర్తలు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, శ్రీనాధాచార్యులు, బాలరాజు, సుధాకర్, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, అంజయ్య, భానుప్రసాద్, బుచ్చయ్య, లక్ష్మయ్య, మల్లేశం, లక్ష్మీనారాయణ, అశోక్ తదితరులున్నారు.

# చౌటుప్పల్‌లో స్వచ్‌తా హి సేవా కార్యక్రమాలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 10వ వార్డులో శనివారం స్వచ్‌తా హి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి హాజరై పాఠశాల పిల్లలతో కలిసి ఒక గంట పాటు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పుష్పలత, ఆర్‌పి హైమావతి, వార్డు అధికారులు బొంగు వెంకటేశం తదితరులున్నారు.

# ఎంఇవో కార్యాలయం ఎదుట ధర్నా

*గరిడేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*




మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని శనివారం ధరా ్న చేశారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు షేక్ యాకూబ్ మాట్లాడుతు గత ఏడాది మార్చి నెలలో కార్మికుల వేతనాలను రెండువేలు పెంచుతామని సాక్షాత్తు ముఖ్యమ ంత్రి కెసిఆర్ హామి ఇచ్చినప్పటికి ఇప్పటివరకు అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. జివో నెంబర్ 8 ప్రకారం వేతనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజనాల ఏజెన్సీలకు గ్యాస్ పంపిణి చేయాలని, ఒక్కో విద్యార్థికి 5 నుంచి 7 రూపాయలు ఖర్చు పెట్టి గుడ్డు పెట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే గుడ్లు సరఫరా ప్రభుత్వమే చేయాలన్నారు. గ్యాస్ సరఫరా చేయకపోవడంతో ఏజెన్సీలు కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంట నే ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగమణి, పద్మ, అంజయ్య, విజయ , నాగమణి, రాజ్యం, సురబమ్మ, స్వరూ ప, వెంకటయ్య, నిర్మల పాల్గొన్నారు.

# నవోదయ పాఠశాలలో కిషోర బాలికలకు పోషణ అభియాన్ కార్యక్రమం

*పెద్దవూర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

ప్రాజెక్టు అనుముల పరిధిలోని నవోదయ పాఠశాలలో కిషోర బాలికలకు పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐరన్ సంబందిత ఆహార పదార్ధ ల గురించి మిల్లేట్స్ ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. బేటి బచావో బేటీ పడావో గురించి తెలియజేస్తూ టోల్ ఫ్రీనెంబర్ 1098 గురించి తెలియజేయడం జరిగింది. హ్యూమన్ ట్రాఫికింగ్ ఆడపిల్లల అక్రమ రవాణా విద్య వల్ల విద్య వలన కలిగే లాభాల గురించి ఆడపిల్లలు అన్ని రంగాలోప్ల ముందుండాలని ఆర్థికంగా ఉన ్నత విద్యనభ్యసించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార ్యక్రమంలో నవోదయ కళాశాల ప్రిన్సిపాల్, సిడిపిఓ పద్మావతి, అద్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నీలం లక్ష్మీదేవిని ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్యాలరూరల్,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నీలం లక్ష్మీదేవిని ప్రభుత్వం వెంటనే ఆదుకొని, రేషన్ కార్డును పునరుద్ధరించాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆగ్రామంలోని నీలం లక్ష్మీదేవి ఇంటికి ఆయన వెళ్లి ఆమెను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి ఇంటి పక్కన ఉన్నవారికి నెలకొన్న వివాదం నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు ఆమెకున్న రేషన్ కార్డును రద్దు చేశారని, మిషన్ భగీరథ నీరురాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోనట్లయితే 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, మండల ప్రధాన



కార్యదర్శి బోడిగే లక్ష్మయ్య,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శులు చేపూరి రాజు, ఆదిమల్ల దేవేందర్,నర్సింగ్ వెంకటేశంగౌడ్, రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి, వార్డు సభ్యుడు గరిషె శ్రీనివాస్,పాపని వాసుదేవ్, నీల నరసింహ,ముంత మల్లేష్, చినేని జానయ్య, గంజి నర్సింహా, సోమగోని నరసింహ, మైల పరమేష్, అన్నెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్మృతి వనానికి మట్టి సేకరణ

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

దేశ రాజధాని ఢిల్లీలో నిర్మించనున్న అమరవీరుల స్మృతి వనానికి దేశవ్యాప్తంగా మట్టిని సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం నాదేశం - నామట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తపాలశాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ కె.రఘునాథస్వామి అన్నారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలంలోని పేరేపల్లి, ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాల్లో తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల కుటుంబాలను సందర్శించి,వారు నివసించిన ప్రదేశాలలోని పిడికెడు మట్టిని తమవారసుల నుండి కలశంలో సేకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల కోసం దేశ రాజధాని దిల్లీలో నిర్మించతలచిన అమృత వాటిక కోసం సేకరించిన మట్టిని పంపనున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రత్నం పుష్పమ్మనర్సింహ్మా, పాలెం మాధవి మల్లేష్ గౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి, తపాలాశాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్.రవి, ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి,సుధాకర్‌రెడ్డి, పోస్టుమాస్టర్లు హరీష్ కుమార్,రవీందర్, చందన, వాణి, అంతటి నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేషుని నిమర్జనం

మునగాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



బుర్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు బుర్ర పుల్లారెడ్డి శనివారం మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో దళిత వాడలో అంబేద్కర్ యువజన సంఘం వారి ఆద్వర్యంలో బుర్ర ఫౌండేషన్ ద్వారా ఇచ్చిన గణేష్ విగ్రహానికి నవరాత్రులు పూర్తి చేసుకొని నేడు నిమర్జనా కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ఆద్వర్యంలో పుల్లారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సామాజిక ఉద్యకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు మాదాసు దాసుప్రభాకర్, రేవూరి బాబు, అశోక్, కోటేస్, కిన్నెర శ్రీను, వీరబాబు, మహేస్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మునగాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:

మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్న బోజన కార్మికులు చేపట్టిన సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకపోయినచో నీరవాదిక సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ధనమ్మ, కార్యదర్శి బచ్చలకూర మంగమ్మ, కె. సరోజన, నాగమ్మ, లింగమ్మ, బొందమ్మ, ఎల్ సరోజన, నర్సమ్మ, కెప్రమీల, దనలక్ష్మి, బి. సరోజ, లక్ష్మి, అరుణ, ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.




# పుట్టిన రోజు సందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న ఈర్ల రామకృష్ణ

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :



నాగార్జునసాగర్ నందికొండ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు జగదీష్‌రెడ్డిని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

# అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తపాల శాఖ ఆధ్వర్యంలో మేరా మిట్టి-మేరా దేశ్ కార్యక్రమం

అనంతగిరి ప్రభాతవార్త:



శనివారం అనంతగిరి మండల గొండ్రియాల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా మేరా మిట్టి-మేరా దేశ్, మట్టి కా నమన్ వీరోన్ కా వందన్, అమృత కలశ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వతంత్ర సమర యోధులు వంకాయలపాటి నారాయణ సతీమణీ వంకాయలపాటి నాగమ్మ ఇంటి నుండి మట్టిని సేకరించారు. ఈ యం.యం.యం.డి యాత్రలో హుజుర్ నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి. సందీప్ మెయిల్ ఓవర్సీర్స్ కోటయ్య, మతీన్, గ్రామ సర్పంచ్ నెల్లూరి లీలావతి, జెడ్‌పిహెచ్‌ఎస్ హెచ్.ఎమ్ విద్యార్థిని, విద్యార్థులు కోదాడ ఉప తపాల కార్యాలయ బ్రాంచి పోస్ట్ మాస్టర్న్ మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నడిగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులు శనివారం స్థానికంగా ధర్నా నిర్వహించారు. 20 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న ప్పటికీ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. వేతనాలను పెంచాలని, ప్రభుత్వం పెంచిన వేతనాలను చెల్లించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నెలకు 22 వేలు వేతనం చెల్లించాలన్నారు. బకాయి పడ్డ బిల్లులను మంజూరు చేయాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా మెను బిల్లులు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో భోజన పథక కార్మికులు ఉమ, మణెమ్మ, నాగమ్మ, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవం

నడిగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని వల్లాపురం గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి చంద్రయ్య, ఎంపిఒ లింగారెడ్డి మాట్లాడుతూ పౌరహక్కులను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. కులవివక్షకు చోటివ్వద్దన్నారు. ప్రభుత్వం ప్రతి నెల ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాలకృష్ణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాలరావు, ఎపిఎం రామలక్ష్మి, పంచాయతీకార్యదర్శి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మైనార్టీ కళాశాలలో సమస్యలను తెలుసుకుంటున్న ఎంపిపి

గుర్రంపోడ్,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలంలోని పిట్టలగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గురుకుల మైనార్టీ జూనియర్ కళాశాలలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్నటువంటి చేతిపంపు, బాగు చేపించి కొత్త చేతి పంపు సెట్టు కొత్త బోరు పంపు సెట్టుని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తమ గుర్రంపోడ్ మండలంలో, పరిసర ప్రాంత, మైనార్టీ విద్యార్థులకు చక్కటి విద్య, వసతి భోజన సదుపాయం అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి తోడ్పడుతుందని, తమ నుండి కూడా పూఉర్తి సహకారం ఈ కళాశాల ఉంటుందని తెలియజేశారు. సరదాగా పిల్లలతో మాట్లాడి మంచి చదువులు చదువుకొని, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని చెప్పారు. వీరి వెంట కళాశాల ప్రిన్సిపల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి,పిట్టలగూడెం సర్పంచ్ పోలె రామచంద్రం,కోయిగూరెం బావి ఎంపిటిసి పురం వేణు హేమలత, బొల్లారం సర్పంచ్ కామల్ల రేవతి నర్సింహ పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా చేయడమే బిఆర్ఎస్ లక్ష్యం

- నియోజక వర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేది మేమే
- విమర్శ, ఆత్మ విమర్శలతో సాగిన సభ
- ఏకగ్రీవంగా అభ్యర్థిని గెలిపించుకుంటామని బిఆర్ఎస్ శ్రేణుల శపథం





వేములవాడ, ప్రభాతవార్త.

మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేసుకోవాలని, వేములవాడ నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే రమేష్ బాబు అన్నారు. ప్రతిపక్షాలకు ఇక్కడ చోటు లేదని, గత కొన్ని సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నామని, నియోజక వర్గ ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. నాకు పదవీ లేకున్నా నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని అన్నారు. సవాలు ఎదురైనప్పుడు దీటైన జవాబు చెప్పే వారే అసలై సిఫాయి అని చెప్పారు. మన పార్టీలో ఉన్న కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ ఎంతో నిబద్ధతతో పని చేస్తారని, ఇప్పుడు కూడా కష్టపడి పిన చేసి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావును గెలిపించుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో కొన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యంగా ముంపు గ్రామాల సమస్యలు, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, కొనరావుపేటలో 4 బ్రిడ్జీలు, రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసే విధంగా పని చేద్దామని అన్నారు. వేములవాడ నియోజక వర్గం క్రమశిక్షణతో కూడిన బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేసామని, రాబోయే కాలంలో కూడా సేవ చేస్తామని మాట్లాడారు. బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు వేములవాడ పెట్టింది పేరని అన్నారు. శాసన సభ్యుని కంట్రోల్ ఉన్న నియోజక వర్గాల్లో వేములవాడ నియోజక వర్గం మొదటి జాబితాలో ఉందని తెలిపారు. అభ్యర్థుల ప్రకటనలో మొదట ప్రస్తావించిందని, మన ఎమ్మెల్యే రమేష్ పేరునే అని కొనియాడారు. గత 60 సంవత్సరాల నుంచి చెన్నమనేని కుటుంబం మీ అందరితో మమేకమై ఉందని అన్నారు. ఇంత కాలం ప్రజా సేవలో కొనసాగడం మాములు విషయం కాదని అన్నారు. అనివార్య కారణాల వల్ల ఇప్పుడు మార్పు జరగడం భావోద్వేగాలు ఉండటం సహజమేనని, ఎమ్మెల్యే రమేషబాబ్ సూచనలు, సలహాలతో నియోజక వర్గాన్ని ముందుకు తీసుకు వెళ్తానని తెలిపారు. మనందరిది బిఆర్ఎస్ కుటుంబం అని, సమష్టిగా అందరి సలహాలను తీసుకుంటానని, ఇందులో మొదటి, రెండవ ప్రాధాన్యతలు ఉండవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు కెసిఆర్ అవసరం ఉందని, అందువల్లే మూడవ సారి సిఎంగా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందరినీ కలుపుకొని సమన్వయంతో పని చేస్తానని మాట్లాడారు. గ్రూప్ రాజకీయాలని ప్రోత్సహించడం చేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు, పార్టీ అధ్యక్షులు సత్తి రెడ్డి, గడీల ప్రసాద్, కమలాకర్, ఎల్లయ్య, రవి, దేవయ్య, పుల్కం రాజు, ఎంపిపిలు రేవతి, స్వరూప, లావణ్య, చంద్రయ్య గౌడ్, వజ్రవ్వ, జడ్పిటిసిలు భూమయ్య, మ్యాకల రవి, ఫ్యాక్స్ చైర్మన్లు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు గంగారం, పొన్నాల శ్రీనివాస్, దేవారాజం, చరణ్ రావు, నామాల ఉమా, లక్ష్మిరాజ ం, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు బంధు సమితి అధ్యక్షులు, మండల పార్టీ కమిటీ మెంబర్స్, అనుబంధ సంఘాల మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులటున్నారు.

## ఆరుగురి జీవితాలకు వెలుగులు ప్రసాదించిన అవయవ దాత గిరి ప్రసాద్ కు జోహార్లు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన కొంద్ర గిరి ప్రసాద్ జమ్మికుంటలో తాపీ మేస్త్రీ పని చేస్తున్నారు. గిరి ప్రసాద్ నడుస్తుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైనా చికిత్స కోసం ఎంజీఎం హస్పటల్ కు తరలించి అక్కడి నుండి సోమాజిగూడ యశోద హస్పటల్ కు తరలించారు. హస్పటల్ వెంటిలేషన్ లో చికిత్స పొందుతున్న గిరి ప్రసాద్ బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు నిర్ధారించగా విషయం తెలుసుకున్న జీవన్ దాన్ బృందం కుటుంబ సభ్యులకు అవయవ దానంపై తండ్రి కొంద్ర పాపారావు, భార్య తిరుపతమ్మ కు ఇతర కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు స్పందించడంతో 2 కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం, 2 కార్నియాలు దానం చేసి, ఆరుగురు బాధితుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన భార్య తిరుపతమ్మ, తల్లి లక్ష్మి, తండ్రి పాపారావుకు, బంధుమిత్రులకు, ప్రోత్సాహించిన జీవన్ దాన్ బృందానికి సదాశయ ఫౌండేషన్ జిల్లా





అధ్యక్షులు మెరుగు భీష్మాచారి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం గిరి ప్రసాద్ అంత్యక్రియలు సొంత గ్రామం ఓదెలలో నిర్వహించారు. గిరి ప్రసాద్ పార్థివ దేహానికి పలువురు నాయకులు, స్నేహితులు, బంధుమిత్రులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గిరి ప్రసాద్‌కి ఆరు సంవత్సరాల కూతురు నిప్పంటించగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన పరికిపండ్ల నరహరి...

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శాలవాడకు చెందిన మాజీ ఆప్కో డైరెక్టర్ దాసరి మల్లయ్య ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను శనివారం మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుణసాగర్, ఇంగిలే రామారావు, పాషా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీడీవో దివ్యదర్శన్‌రావుకు వీడ్కోలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు విధులు నిర్వహించి ఇటీవల కరీంనగర్ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావుకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేసి, వారు మండలానికి చేసిన సేవలపై పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన గెజిటెడ్ ఉపాధ్యాయురాలు మంజుల

...ఘనంగా సన్మానం

దేవరకొండ,30సెప్టెంబర్,ప్రభాతవార్త:




ఇటీవల జరిగిన పదోన్నతులలో భాగంగా దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులో గల జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలుగా తైలం మంజుల శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉపాధ్యాయ సంఘం దేవరకొండ మండల శాఖ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్, కార్యదర్శి పందిరి నరసింహారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు రేణికుంట్ల రాజశేఖర్,అంకం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు చకిలం సంతోష్ కుమార్, డిండి మండల ప్రధాన కార్యదర్శి దాసోజు గణేష్, సభ్యులు రావిరాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు సయిద్, అలీమ్,నారాయణసింగ్, వెంకటేశ్వర్లు, జహీరాబేగం, అల్వాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం కేంద్ర ప్రభుత్వం మీద యుద్ధమే

- మంద కృష్ణ మాదిగ పాదయాత్రను జయప్రదం చేయండి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఎసీ ్స వర్గీకరణ బిల్లు కోసం కేం ద్ర ప్రభుత్వం మీద యుద్ధమే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎసీ ్స వర్గీకరణ బిల్లును శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అక్టోబర్ 4న అలంపూర్ చేపట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచా ్చరు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవన్‌లో జరిగిన కందుకూరి సోమన్న అధ ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరై మాటా ్లడారు. ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ వర్గానికి నష్టం లేదు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బంది ఏమీ ఉండదన్నారు. సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం ఎస్సీ వర్గీకరణ మాత్రమే అన్నారు. నిజంగా బిజెపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే శీతాకాలపార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధించడానికే మంద కృష్ణ మాదిగ మహా పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. అక్టోబర్ 4 నుండి నవంబర్ 4 వరకు నెలరోజుల పాటు యాత్ర కొనసాగుతుందని, నవంబర్ 4న లక్షలాది మందితో మాదిగలవిశ్వరూప మహాసభను నిర్వహిస్తునా ్న మన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాడె రమేష్ మాదిగ, బోడ సునీల్ మాదిగ, గొడపర్తి జానకి రామయ్యచౌదరి, జీడిమెట్ల రవీందర్ మాదిగ, పంగ ప్రణయ్ మాదిగ, ఇరిగి శ్రీశైలం మాదిగ, ఆడెపు నాగార్జున మాదిగ, శ్రీశైలం మాదిగ, నాగార్జున మాదిగ, బొజ్జ చినమాదిగ, శంకర్ మాదిగ, స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మున్సిపల్ సాధారణ సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఉదయం 10గంటలకు ప్రారంభమైన సమావేశంలో మొదటగా ఎజెండాకు సంబంధించిన అంశాలను కౌన్సెల్ సభ్యులకు వివరించారు. 19లక్షల 80వేల రూపాయలతో మూల వాగులో సద్దుల బతుకమ్మ పండుగకు చేయబోయే ఏర్పాట్లపై చర్చించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకు వచ్చి పట్టణంలో సిసి రోడ్లు, గడప గడపకు మౌళిక వసతులు కల్పించే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన సమావేశంలో ఎజెండాకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష్ కుమార్, ఏఈలు నరసింహా స్వామి, నర్మద, పాలక వర్గ సభ్యులు, కో ఆప్సన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# రఘునాధపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో శనివారం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందించారు. లబ్ధిదారులైన రాచకొండ చంద్రకళకు రూ.40వేలు, సంగిశెట్టి పద్మకు రూ.35వేలు, బల్ల రేణుక రూ.35వేల చెక్కులను అందించారు. అందుకు కృతజ్ఞతగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. పేదల పాలిట సిఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తముల వినియోగపడుతుందని, అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చచంద్రశేఖర రావుకి, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాజాపేట మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, పార్టీ నాయకులు కటకం వెంకటేశం, గుర్రం సిద్దిరాములు, కటకం చిన్న వెంకటేశం, నేరెళ్ల భద్రయ్య, సీస శ్రీను, మార్క శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డును పరిశీలించిన సీపీఐ బృందం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట, రేణిగుంట మధ్యలో రోడ్డు, బ్రిడ్జిని సిపిఐ బృందం శనివారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ.. బేగంపేట గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గంధమల్ల చెరువు నుండి వస్తున్న నీళ్ల వలన బేగంపేట, రేణిగుంట మధ్యన రోడ్డులో బ్రిడ్జి పూర్తిగా కూలిపోతుందని, ఈ బ్రిడ్జి నిర్మాణానికి పది నెలల ముందే నిధులు మంజూరి అయ్యాయని అన్నారు. అదే సమయంలో నిర్మాణం పనులు ప్రారంభించకుండా వర్షాకాలం ముందు బ్రిడ్జిని ప్రారంభించారని, బ్రిడ్జి కాంట్రాక్టర్ నిబంధన ప్రకారం పని ప్రారంభించకుండా వేరే మార్గం నుండి రోడ్డును వేయించడం జరిగిందన్నారు. దానివలన ఉన్న డ్యాం మొత్తం కొట్టుకొని పోయిందని రోడ్డు మీద మట్టి పోసి తాత్కాలికంగా రోడ్డు వేయడం వలన వాగు మొత్తం తొవ్వి పక్కకు పోయడం వలన నీరు రైతు పొలాల నుండి రావడం వలన రైతు భూములు మొత్తం కోతకు గురి కావడం జరిగిందన్నారు. దాదాపు పది ఎకారల వరకు నష్టం వాటిల్లిందని, రోడ్డు



మొత్తం కొట్టుకపోయి ఇప్పుడు పూర్తిగా రైతులకు నష్టం చేసి రాజపేట మండల కేంద్రానికి రవాణా పూర్తి పూరితగా బంద్ అయింది కావున ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్ అండ్ బి వాళ్ళు స్పందించి వెంటనే ఈ రోడ్డు నిర్మాణం చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40వేలు నష్టపరిహారం ఇవ్వాలని, ఈ డ్యాం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండల సీపీఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిపిఐ కార్యకర్తలు, ఏఐటీసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, మూల హరినాథ్, మూల రాములు, కూతురు నరిసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మనసు కరగాలంటూ మల్లన్న దేవునికి పొర్లు దండాలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలోని అంగన్వాడీ హెల్పర్స్ అందరూ కలిసి సమ్మెలో భాగంగా 20వ రోజు అయిన శనివారం రాజాపేట మండల కేంద్రంలోని మల్లన్న గుట్ట దగ్గర మల్లన్న దేవునికి పూజలు చేసి పోర్లు దండాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కరుణించి అంగన్వాడీలకు అంగన్వాడీ ఉద్యోగస్తులకు కనిస వతేనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ తర్వాత టీచర్‌కి పది లక్షలు ఆయాకి ఐదు లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, అన్ని డిమాండ్లు నెరవేరాలని ఆ మల్లన్న స్వామికి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ.. తమ కోరికలన్ని నెరవేరేవరకు, డిమాండ్స్ అన్ని నెరవేరేవరకు ఈ పోరాటాన్ని ఆపబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆయలంలో భాద్రపద మాసం శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని, శ్రీ స్వామివారికి సహస్ర నామార్చన అష్టోత్తర వతనామార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు, చింతపండు శ్రీధర్‌రావు, బూరేల స్వామి, చేన్న నర్సింరావు, కటకం శ్రీనివాస్, రాచకొండ వెంకటేశం, చేన్న బాల సిద్దులు, కటకం సంతోష్, లోక వినయ్, చిప్ప సుదర్శన్, భీమనపల్లి విష్ణు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో గణేషునీ వద్ద బీర్ల ఐలయ్య పూజలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో పలు వినాయక మండపాలను శనివారం సందర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కోదాడ రూరల్, ప్రభాతవార్త:**




రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం భోజన కార్మికులు ఎదుర్కొటుంన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం,ముత్యాలు కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని ఎం ఈ వో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అసెంబ్లీలో సీఎం కెసిఆర్ మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. కార్మికులకు నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పుచేసి వంట చేయాల్సి వస్తుందని, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్త మెను పెట్టడం సాధ్యం కాదని కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలని లేదా పాత మెనూ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనంగా 28వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగలక్ష్మి, సుజాత, కుసుమ, అనంత, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 టియుడబ్ల్యూ జె ఆంధోళన కార్యక్రమం

..గిరిధర్ రావు

**దేవరకొండ,30సెప్టెంబర్,ప్రభాతవార్త:**

దేవరకొండ నియోజకవర్గంలో అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్టల యూనియన్ (ఐజెయూ)చేపట్టే ఆంధోళన కార్యక్రమంలోజర్నలిస్టుంతా పాల్గొని విజయవంతం చేయాలని ఐజెయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జర్నలిస్టుల సమస్యలపై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరికీ రక్షణచట్టం, అక్రిడిటేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలలు,హెల్త్ కార్డులు తదితర డిమాండ్‌ల పరిష్కారంకోసం దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా ఐజెయు ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు ,కార్యక్రమాన్ని జర్నలిస్టులంతా విజయవంతం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

# బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో విస్తారక్ ప్రవాస్ యోజన

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

శనివారం బీజేపీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మండల విస్తారక్ ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీజేపీ ఎస్‌సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రవాస్ యోజన విస్తారక్ వేముల అశోక్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని శక్తి కేంద్రం ఇన్చార్జులు అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, బూత్ సభ్యులు, మండల నాయకులు అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి, వచ్చే ఎన్నికల్లో గెలుపు దిశగా పని చేయాలని కోరారు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలన్ని ప్రతి ఒక్కరికి చేరేలా అందరూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి కళ్ళెం రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాశీనాథ్, శోభన బాబు, జిల్లా నాయకులు బొబ్బిలి ఇంద్రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు దయ్యాల కుమార్, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి, నాగం శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏదుల మల్లారెడ్డి, మండల పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బండి ఉప్పలయ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పిక్క పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడికి 25వేల విరాళం

**వలిగొండ ప్రభాతవార్త:**



ζమండలంలోని జాలుకలువ గ్రామంలో అయ్యప్ప గుడి అభివృద్ధికి రూ.25వేలు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బైరు మల్లేశం, రాధారపు దానయ్య, బోయపల్లి మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, పోలు నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వానలకు మరోసారి తెగిన బేగంపేట బ్రిడ్జి రోడ్డు

**రాజాపేట ప్రభాతవార్త:**



రెండు రోజులపాటు కురిసిన భారీ వర్షాలతో రాజాపేట మండలం బేగంపేట వాగు రోడ్డు తెగిపోయింది. శనివారం ఉదయం రోడ్డు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆ రోడ్డు వెంట ప్రయాణం చేయొద్దని ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. నీటి ప్రవాహానం పొట్టిమర్రి వాగు వద్ద వేగంగా ఉండడంతో వేరే మార్గాలో ప్రయాణించాలని సూచించారు. మండలంలోని ఇతర వాగుల పరిస్థితిని కూడా ఆయన పోలీసు బృందంతో పరిశీలిస్తున్నారు. ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# ఫోటో గ్రఫీలో కొత్తదనం నేర్పించడమే ఫోటోఎక్స్‌పో

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీతో పోటీపడుతూ ఫోటోగ్రాఫర్లు కొత్తదనం నేర్చుకోవాలి. ఫోటోగ్రఫీ అనేది చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకాలు అలాంటి వృత్తిలో ఉంటూ మన వృత్తిని మనం గౌరవించుకుంటూ దిన దినంగా అభివృద్ధి చెందాలి అలాగనే ఫోటోగ్రఫీలో రోజురోజుకు కొత్తదనం నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాద గిరి, మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, అమర్నాథ్ శ్రీను, కోటేశ్వరరావు, వర్మ, హామధ్, రమేష్, కృష్ణమూర్తి, న్యూ జెమినీ, ఉపేందర్, మదర్, సైదా వేణు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో గోమాత పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవి భవన్‌లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం విఘ్ననాథుని సన్నిధిలో భక్తులు గోమాత పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సమస్త దేవతల వాసం ఉండే గోమాతను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని వినాయకుని సన్నిధిలో గోమాత పూజలను ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మహిళలు ఎంతో ఉత్సాహంతో భక్తితో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయాలను పాటిస్తే అందరికీ ఎల్లవేళలా శుభాలు కలుగుతాయని అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ అన్నారు. అనంతరం స్వామి వారి పూజాది కార్యక్రమాలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు, అల్పాహార వితరణ నిర్వహించారు.

**ఘనంగా స్వామి వారి శోభా యాత్ర** – పదకొండు రోజులు భక్తుల పూజలందుకున్న వాసవి భవన్ వినాయకుని శోభా యాత్ర శనివారం



ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుని మేళతాళాలతో సాంప్రదాయ కోలాట నృత్యాలతో పురుషులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సాగనంపి తమ పాపాలను కడిగి శుభాలను కలిగించాలని కోరుతూ గణపయ్యను గంగమ్మ చెంతకు చేర్చారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, మండల పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.




# జనరల్ సీట్లలో ఒక ఆర్యవైశ్యుడు పార్టీలకు అతీతంగా నామినేషన్ వెయ్యాలి

చిట్యాల, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):



రాష్ట్రంలోని అన్ని జిల్లాలో జనరల్ సీట్లలో ఆర్యవైశ్యులు నామినేషన్ వేయాలని నల్లగొండ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం హైద్రాబాద్‌లో జరిగిన ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుక బడిన ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం వెంటనే రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ ఏర్పాట్లు చేయాలి అని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షకు నల్లగొండ జిల్లాలోని అన్ని గ్రామాల, మండలాల నుండి వేలాదిగా తరలివచ్చి ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సాధన దీక్షకు చిట్యాల నుండి వెళ్ళిన వారిలో కనకదుర్గ గుడి చైర్మన్ శీలా సత్యనారాయణ, యువజన విభాగం మండల అధ్యక్షులు కల్వకుంట్ల రవి, పట్టణ అధ్యక్షులు వనమా ప్రవీణ్, వేలుపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో పలు కుల సంఘాల భవనాలకు శనివారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. రూ. 30 లక్షలతో నిర్మించనున్న పద్మశాలి భవన నిర్మాణ పనులను, రూ. 25 లక్షలతో ఎస్సి కమ్యునిటీ హాలు నిర్మాణ పనులను, రూ. 15 లక్షలతో ఆర్ఎంపి యునియన్ బిల్డింగ్ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షలతో నిర్మించ నున్న వడ్డె ర కమ్యు నిటీ హాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు, అన్ని వృత్తుల వారిని అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి సహకారంతో నిధులు ఏర్పాటు చేయిస్తున్నానని, వచ్చే ఎన్నికల్లో గెలిపించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ అధ్యక్షుడు



వెల్లెల సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, దుబ్బాక పావని శ్రీధర్, ఆయా కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్‌కు ఘన నివాళి

చిట్యాల, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):



హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు రైతు సంఘం, సిపిఎం నాయకులు ఘన నివాళులర్పించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్‌లు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రైతు అభ్యున్నతికి తన జీవితం అంకితం చేసిన మహనీయుడు స్వామినాథన్ అని కొనియాడారు. ఈకార్య క్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ శ్రీనివాస్, షీలా రాజయ్య, ఐతరాజు నరసింహ, లడే రాములు, సుర్కంటి బుచ్చిరెడ్డి, దేశబోయిన లింగస్వామి తదితరులు ఉన్నారు.

# అన్ని దానములకన్నా అన్నదానము మిన్న

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వేణు గోపాలస్వామి ఆలయం వద్ద నవశక్తి యూత్ ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆయన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వ హించి అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శాంతి యుతంగా ఉత్సవాలను జరుపుకోవలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల, పట్టణ నాయకులు, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాని, వచ్చే ఎన్నికల్లో గెలిచి మరింత అభివృద్ధిని చేసి చేపిస్తానని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న ఎస్సి కమ్యునిటీ హాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం వినూత్నంగా

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)



వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది లడ్డూ వేలంపాట. కానీ ఇందుకు భిన్నంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా లడ్డూను వేలంపాట వేయకుండా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ దంపతులకు అందజేశారు. శనివారం స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు సర్పంచ్ దంపతులకు శాలువాలతో సన్మానించి లడ్డూను అందుకున్నాక ఆయన శోభా యాత్రను ప్రారంభించారు. వినాయకుని లడ్డూను గ్రామాభివృద్ధి కొరకు అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త)



ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో తీవ్రగాయాలై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని పేరేపల్లిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన కక్లెం బొందయ్య(60) బేడ బుడిగ జంగాల వృత్తిరీత్యా పాటలు పాడుతూ భిక్షాటన చేసుకుంటూ గత కొద్దిరోజులుగా చిట్యాల మండలంలోని వెలిమినేడులో నివాసం ఉంటున్నారు. శుక్రవారం తన ద్విచక్ర వాహనంపై కులవృత్తిలో భాగంగా భిక్షాటనకోసం పేరేపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి సుమారు ఆరు గంటల సమయంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టారు. దీంతో బొందయ్యకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈ. రవి తెలిపారు.

# నర్సింహ్మను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యుల సలహా మేరకు గుండె శస్త్రచికిత్స చేయించుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వడ్డెగోని నర్సింహ్మ యాదవ్‌ను శనివారం సికింద్రాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జెనిగె కనకయ్య యాదవ్, తెల్సూరి నర్సింహ్మ యాదవ్, సోమ అశోక్ రెడ్డి తదితరులు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుంటారని మనోధైర్యాన్ని కలిగించారు.



# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



చిలుకూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : సహకార సంఘాల అభివృద్ధికి కెసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బెతవోలు సహకార సంఘ పరిధిలోని అచార్యులగడెం గ్రామంలో 33 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోదామును ప్రారంభించి మాట్లాడారు. సహకార సంఘాల బలోపేతంతోనే వ్యవసాయ రంగ అభివృద్ధి చెందుతుందన్నారు. గత పాకవర్గాలు సహకార సంఘాలను నిర్వీర్యం చేశాయని బిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సహకార సంఘాలతో పాటు వానిజ్య పరంగా కూడా అబివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యను సొసైటీ పాలకవర్గం ఘనంగా సత్కరించారు. బెతవోలు సొసైటీ చైర్మన్ భాషం సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కొండా సైదయ్య, చిలుకూరు సొసైటి చైర్మన్ అల్సకాని జనార్దన్, జానకీరామచారి, మాజీ జెడ్పిటిసి భట్టు శివాజీ, నాయకులు తాళ్లూరి శ్రీను, వట్టికూటి నాగయ్య, ములుగూరి నాగరాజు తదితరులున్నారు.

# జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవనాన్ని పరిశీలన



నిడమనూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

నిడమనూరు పట్టణంలో రూ. 5.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవనాన్ని శనివార ం రిజిస్ట్రార్ ఆఫ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ న ందికొండ నర్సి ంగ్‌రావు, ఐటి రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్, జిల్లా జడ్జి జె. నాగరాజులు పరిశీలించారు. భవన నిర్మాణ ప్రణాళికను కాంట్రాక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ కోర్టు జడ్జి టి. స్వప్న, సూపరింటెండెంట్ రేణుక, అంజయ్య, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, బొల్ల ం శ్రీను, పొందిల్ల శ్రీను, ఎస్ఐ గోపాల్‌రావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గాలి పెడుతుండగా టైర్ పేలి వ్యక్తి మృతి



తుంగతుర్తి 30 ప్రభాతవార్త : పంచర్ చేసిన టైర్‌లో గాలి పెడుతుండగా ఒత్తిడితో టైర్ పేలి అందులో ఉన్న ఇనుప డిస్క్ తలకు బలంగా తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేడింజర్ల మండలం పెంచికలదిన్నె గ్రామానికి చెందిన షేక్ సైదా(45) గత 15 సంవత్సరాల క్రితం తన అత్తగారు గ్రామమైన తుంగతుర్తికి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకోని పంచర్ గాలి మిషన్ నడుపుతున్నాడు. ఈ మేరకు ట్రాక్టర్ టైర్ పంచర్ కావడంతో దాన్ని రిపేర్ చేసి అందులో గాలి పెడుతుండగా ఒత్తిడి ఎక్కువై ప్రమాదవశాత్తు టైర్ పేలి అందులో ఉన్న ఇనుప డిస్క్ పైకి లేవడంతో తలకు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమారుడు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఫలాలు అందేలా చేస్తా: ప్రభుత్వ విప్



ఆలేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ఆలేరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఫలాలు అందేనా చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతి, ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేష్, దాసి సంతోష్, ఆడెపు బాలస్వామి, మాజీ జెడ్‌పీటీ బోట్ల పరమేశ్వర్, మార్కెట్ డైరెక్టర్లు పాషికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేస్, కుండే సంపత్, జిల్లా ఆర్టిఏ సభ్యులు, పంతం కృష్ణ, గొర్ల సంఘం డైరెక్టర్ కాపర్ల సంఘం డైరెక్టర్ జల్లి నరసింహులు, వార్డు కౌన్సిలర్లు సీహెచ్ సునీత, దయమని, బేతి రాములు, గుత్త సమంతా రెడ్డి, జింకల రామకృష్ణ, అందె భరత్, సోషల్ మీడియా కోకన్వీనర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలోనే గిరిజన తండాల రోడ్లకు మహర్దశ

ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండరూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామంలోని గిరిజన తండాల రోడ్లకు మహర్దశ రావడం జరిగిందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం దేవరకొండ మండలం వెంకట్ తండాలో 2.34 కోట్లతో బీటీ రోడ్డు పనులకు,ఫత్లవత్‌తండ(టీ) వద్ద రూ.2 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు, కలకొండతండా వద్ద 3.45కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు దేవరకొండ శాసనసభ్యులు శంకుస్థాపనచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అన్నిరకాలుగా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని తండాలకు రోడ్లతోపాటు గ్రామపంచాయతీ భవనాలను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కెసిఆర్ గారి హయాంలోనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు, రైతు బీమా రుణమాఫీతోపాటు రైతు పండించిన ప్రతి గింజలు కొంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు.126 కోట్లతో నియోజకవర్గంలోని ఖండాలకు వీటి రోడ్లు మంజూరు కావడం జరిగిందన్నారు.త్వరలో ప్రారభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచులు పద్మ దస్రు, నేనావత్ గామ్లి బాలాజీ, ఉప సర్పంచ్ మహేందర్, లక్ష్మణ్, బొడ్డుపల్లీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత బీమా పథకం ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌దే

ఎమ్మెల్యే కూసుకుంట్ల



చండూరు, 30సెప్టెంబర్ ,ప్రభాతవార్త: చేనేత బీమా పథకం ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 76వ వార్షికోత్సవ,60వ సాధన మహాసభ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జియో ట్యాగింగ్ కలిగిన ప్రతి కార్మికునికి చేనేత మిత్ర పథకం కింద ప్రతి నెల 3వేల రూపాయలు అందించి నేత కార్మికులను ఆదుకుంటున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలకు అండగా ఉండాలని అన్నారు. చేనేత సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.గృహ లక్ష్మి పథకంలో చేనేతలకు సముచిత స్థానం కలిపిస్తామని అన్నారు. అదేవిదంగా షాధిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలకు చేనేత చీరలు వర్తింపజేసేలా కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.అంతకుముందు ఎమ్మెల్యే 10లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటి భవనానికి శంకుస్థాపన చేశారు. సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, చిలుకూరి రాధిక శ్రీనివ్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు రాపోలు నారాయణ, జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి, కోమటి వీరేశం, పులిపాటి ప్రసన్న, జూలూరు ఆంజనేయులు, ఏల వెంకటేశం, చిలుకూరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పులిచర్లను మండల కేంద్రంగా చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తాకు వినతి



పెద్దవూర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : పులిచర్లను మండల కేంద్రంగా చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి శనివారం అసెంబ్లీ కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ చాంబర్లో గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మారుమూల ప్రాంతాలైన 12 గ్రామపంచాయితీల సముహాన్ని పులిచర్ల మండల కేంద్రంగా చేస్తే ఇక్కడ ప్రజలకు పాలన సౌలభ్యంగా ఉంటుందని వివరించడం జరిగింది. దీనికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి వినతి పత్రాన్ని వెంటనే సీఎం కార్యాలయానికి ప్యాక్ ద్వారా పంపుతానని తెలిపారు.

# మంచినీటి వృథాపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్

ప్రభాతవార్త కథనానికి స్పందించిన కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : చిట్యాల మండలం ఎలికట్టెలోని సుందరయ్య కాలనీలోని మంచినీటి ఉపరితల ట్యాంకు ద్వారా వృధాగా అవుతున్న తాగునీటిపై సెప్టెంబర్ 3వ తేదీన వార్త దినపత్రికలో 'ఈ వృధాకు బాధ్యులెవరు అనే శీర్షికన ప్రచురించిన కథనానికి జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ శనివారం స్పందించారు. మండలంలోని ఎలికట్టె గ్రామంలోని సుందరయ్య కాలనీలోని ఉపరితల ట్యాంకు ద్వారా నీరు నిండిపోయి పొర్లి పోతుంది. దీంతో ఈనీటి వృధా అవుతున్న తీరుపై గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యంపై వివరిస్తూ ప్రచురించిన వార్త కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మంచినీటి వృధాకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు నోటీసులు అందజేశారు. అంతేకాకుండా గ్రామ అవసరాల మేరకు నీటి సరఫరా చేయాలని నోటీసులో పేర్కొన్నారు. ఇందుకు బాధ్యులైన సంబంధిత నీటి సరఫరా విభాగం అధికారులను తగిన పర్యవేక్షణ చేయవలసిందిగా ఆయన సూచించారు.

# ఆశాలకు రూ. 18వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యం.డి.సలీమ్



*తిప్పర్తి, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:*
వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌కు 18వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యం.డి సలీమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆశా వర్కర్ల ఆరో రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తిలో సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు. రిజల్ట్స్‌రాయడం సర్వేలు చేయడం అన్‌లైన్ పనిచేయడం బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారు. డబ్ల్యూ హెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశావర్కర్‌లకు అవార్డును కూడా ప్రకటించింది. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశాలకు నేటికి వేతన నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు. ఇంత పనిచేస్తున్న ఆశాలకు కేవలం రూ. 9750లు పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంన్నది. ఆశాల పారితోషకాలు సరిపోకా ఆశావర్కర్లు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఆశల పారి తోషకాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిబి లెప్రసీకంటివెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని వాలంటరీలను ఏర్పాటు చేయాలని ఆశాలకు పనిభారం తగ్గించాలి జాబ్ చార్టును విడుదల చేయాలి. కేంద్రంచెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయిలు డబ్బులు వెంటనే చెల్లించాలి 32 రకాల రిజల్ట్స్‌ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వ సప్లై చేయాలని కోరారు. అనేక దఫాలుగా నిరసన కార్యక్రమాలు తెలియజేసిన ప్రభుత్వం స్పందించకపోవడం వల్లనే 25నుండి సమ్మెకు వెళ్తున్నామని అన్నారు. ఈ సమ్మె వల్ల ప్రజలు పడే ఇబ్బందులు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు తిప్పర్తి మండల నాయకులు మంత్రాల మంగమ్మ, ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టి.పార్వతమ్మ, పూలమ్మ, విజయ, రాజేశ్వరి, పుష్పలత, ధనమ్మ నిర్మల పుష్ప, సైదమ్మ జ్యోతి పుష్పలత, సువర్ణ, సునీత , రుద్రమ్మ, వసంత, సుజాత,పద్మ, యలమ్మ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిశీలక బృందం అకస్మిక తనిఖీ

*తిప్పర్తి, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త*
: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్వరలో అమలు కానున్న ఉన్నతి కార్యక్రమం ప్రారంభ పరీక్ష వివరాలు సేకరించడానికి జిల్లా పరిశీలక బృందం శనివారం తిప్పర్తి మండలంలోని పలు పాఠశాలల్లో తనిఖీ నిర్వహించారు. ఉన్నతి కార్యక్రమం నిర్వహణ గురించి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు గత నెలలో 3 రోజులు పాటు శిక్షణను జిల్లా స్థాయిలో నిర్వహించారు. విద్యార్థులు కనీస అభ్యాసనా స్థాయిలో సాధించేలా చూడాలని బృంద సభ్యులు తెలిపారు. ఈప్రత్యేక కార్యక్రమం 6నుండి 9వ తరగతి విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని వారు సూచించారు. పరిశీలక బృందం తిప్పర్తి బాలుర బాలికల ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలక బృందం సభ్యులు రాజేందర్,



బాలరాజు, గౌతమి ప్రధానో పాధ్యాయులు నరసింహ నాయక్, అరుణశ్రీ, ఉపాధ్యాయులు చిటుప్రోలు సదానందం, శ్రీనివాసులు, చక్రధర్, భిక్షపతి, మంజులత, జ్యోతి, పద్మలత, దామోదర్‌రెడ్డి, నాగమణి పాల్గొన్నారు.

# ఆరవ రోజుకు చేరిన ఆశావర్కర్ల సమ్మె

### వినూత్న రీతిలో నిరసనలు



*కట్టంగూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*
తమ న్యాయమైన డిమాండ్ల సాధనకొరకు మండలకేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శనివారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈసందర్భంగా సమ్మెను ఉద్దేశించి ఆశా వర్కర్ల సంఘం జిల్లా నాయకురాలు తవిటి వెంకటమ్మ, మండలశాఖ అధ్యక్షురాలు చౌగోని ధనలక్ష్మిలు మాట్లాడుతూ తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఏండ్లకు ఏండ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ తాము సేవలందిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. తాము ప్రాజెక్టు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణలు పొందామని, తాము అన్నిరకాల రిజిష్టర్స్ రాయడం, సర్వేలు నిర్వహించడం, ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, బిపి,షుగర్, థైరాయిడ్ వంటి ఎన్నోరకాలైన పరీక్షలను నిర్వహిస్తు న్నామన్నారు. వీటితోపాటు గర్భిణీ, బాలింతలు,చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తు న్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ వేతన నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యానికి గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమ్మెలో ఆశావర్కర్లు భూపతి రేణుక, ఐతగోని విజయలక్ష్మి, గడగోజు సుజాత, పార్వతమ్మ,గాజుల శ్రీదేవి, రేణుక, అనిత,అబ్బగోని సంతోష,శోభ,సుజాత, సంధ్యలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి గడపగడపకు మిషన్ భగీరథ నీరు

### దేవరకొండ శాసనసభ్యులు రవీంద్రకుమార్

*దేవరకొండరూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*
దేవరకొండ మండలం ఎల్లారెడ్డి భాయి గ్రామంలో శనివారం రూ.19.20 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్‌ను దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. అనంతరం రూ.ఐదు లక్షలతో చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. భగీరథ పథకం దేశానికి ఆదర్శమన్నారు. ప్రజల కలను సహకారం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ప్రారంభించారన్నారు. ఈకార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పల్ల ప్రవీణ్‌రెడ్డి, నాగవరం నరేందర్‌రావు, మాజీ ఎంపిటిసి జిల్లా రేణుగౌడ్, కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, రేపాని ఈద్దయ్య, బొడ్డుపల్లి కృష్ణ, శంకర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

## వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించేది లేదు

### కరుణకుమారి అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*కొండమల్లేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త*



అంగన్వాడి వర్కర్ పేరును టీచర్‌గా మారిస్తే గౌరవం కాదని వేతనం కూడా పెంచితే గౌరవించినట్లని కనీస వేతనం రూ.26వేలు అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఎఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం కొండ మల్లేపల్లిలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని 20వరోజు సందర్భంగా కరుణ కుమారి మాట్లాడుతూ దేశంలో 48 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఐసిడిఎస్ లో రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది పనిచేస్తున్నారన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటి, రిటైర్మెంట్ బెనిఫిట్ , పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాలలో ఆందోళన చేసిన సందర్భంగా ప్రభుత్వం కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి దానిలో మంత్రి ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటయూసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి,అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల శోభ, విజయలక్ష్మి, పార్వతి, జ్యోతి, సుశీల, నిర్మల, నాగమణి, నీలా పద్మ, జయంతి, సుజాత, బేబీ, అంబాలి, అనిత, అలివేలు, మంగ వెంకటమ్మ, బుచ్చమ్మ, పద్మ,మేరీ నారమ్మ, బుచ్చమ్మ, లక్ష్మమ్మ, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి సర్వీసులో చేసిన సేవలు చిరస్మరణీయం

### ఎంపిపి జెల్లా, జడ్పీటిసి బలరామ్

*కట్టంగూర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



ప్రతి ఉద్యోగి తన సర్వీసులో చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ పదవీవిరమణ పొందుతున్న బొల్లం ముత్తయ్య పదవీ విరమణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయంలో ముత్తయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈసందర్భంగా ముత్తయ్య దంపతులను పలువురు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, బంధు,మిత్రులు ఘనంగా పూలమాలలు,శాలువాలతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఎంపిడిఓ పోరెండ్ల సునీత అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల విద్యాధికారి మేక నాగయ్య, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, ఎంపిటిసి తవిడబోయిన భవానీ, కలిమెర సర్పంచి పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, సత్యనారాయణ, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్‌గౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### -డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్

*మిర్యాలగూడ రూరల్,సెప్టెంబర్ 30 ప్రభాతవార*

రైతుల సేవలోనే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేస్తున్నాయని, రైతుల భాగస్వామ్యంతో సేవాదృక్పదంతో అందించే సహకార రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ పాక్స్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక సహకార భవనంలో నిర్వహించిన మహాజన సభలో అయన మాట్లాడుతూ రూ.30లక్షల దీర్ఘకాలిక రుణాలు, మరో 40మంది రైతులకు రూ.22.96 పంట రుణాలు, రుణమాఫీ పొందిన 62 మంది రైతులకు రూ.36.12లక్షల రుణం చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ప్రస్తుత వానకాలం సీజన్‌లో రూ.32లక్షల విలువ గల విత్తనాలు, ఎరువులను రైతులకు అందించినట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో పంట రుణాలు



రెన్యూవల్ చేయించుకొని వడ్డీ రాయితీ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మచ్చ లచ్చయ్య, డైరెక్టర్లు వెంకట్రామయ్య, జానకిరెడ్డి, నాగరాజు, చంద్రకళ, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన దళితులందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి

### టిఎంఅర్‌పిఎస్ రాష్ట్ర అధికారప్రతినిధి మొండికత్తి లింగయ్య

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

అర్హులైన దళితులందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని టిఎంఅర్‌పిఎస్ రాష్ట్ర అధికారప్రతినిధి మొండికత్తి లింగయ్య అన్నారు. మిర్యాలగూడ మండలం దొండవారిగూడెంలో సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామంలోని 60 దళిత కుటుంబాలు పూర్తి గుడిసెల్లో ఉన్నాయని, గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసుకొని అందరికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పరికల సైదులు, ప్రధానకార్యదర్శిగా తరి వినోద్, కార్యదర్శిగా పోలేపాక కొండల్,




ఉపాధ్యక్షులుగా దోరేపల్లి లక్ష్మయ్యలతో పాఆటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సైదులు, తిరుమలయ్య, చింతల సైదులు, చంద్రయ్య, వెంకన్న, శ్రీను, చందు, జానయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌షాపింగ్ కాంప్లెక్స్‌లు బోర్డు స్వాధీనం..ఇక కిరాయి వక్ఫ్‌బోర్డుకే చెల్లించాలి

### -వక్ఫ్‌బోర్డు ఓఎస్డి మహమ్మద్ సాదత్

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ అస్తులను వక్ఫ్‌బోర్డు సిఇఓ అదేశానుసారం స్వాధీనం చేసుకుంటున్నట్లు బోర్డు ఓఎస్డి మహమ్మద్ సాదత్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఇస్లాపురం(చోటఅశర్ఖానా) వక్ఫ్ షాపింగ్ కాంప్లెక్స్, కుండలబజార్‌లోని (బడాఅఫుర్‌ఖానా) వక్ఫ్ షాపింగ్‌కాంప్లెక్స్‌లోని ప్రతిషాపుకు బోర్డు అధికారులు వెళ్లి షాపులలో ఉన్న కిరాయిదారులను విచారించారు. ఎంత కాలం నుండి షాపుల్లో కిరాయికి ఉంటున్నారు..ప్రతి నెల షాపుకు కిరాయి ఎంత చెల్లిస్తున్నారు..షాపు కరెంట్‌మీటర్ ఎవరి పేరు మీద ఉన్నది, కరెంట్ బిల్లు, షాపు కిరాయి ఎవరికి చెల్లిస్తున్నారు. రశీదు తదితర జీరాక్స్ కాపీలను సమగ్ర వివరాలను బోర్డు అధికారులు సేకరించి రికార్డు చేశారు. వక్ఫ్‌షాపింగ్ కాంప్లెక్స్‌లోని ప్రతిషాపు కిరాయి ఇక నుండి బోర్డు అధికారికి చెల్లించాలని వారు అదేశించారు. షాపుల కిరాయి విషయంలో బోర్డు అధికారి తప్ప ఇతరులకు జోక్యం ఉండదన్నారు. ఈ నిర్ణయంపై ఓఎస్డి సాదత్ విలేకర్లలతో మాట్లాడుతూ కాంప్లెక్స్ షాపుల నిర్వహణ గతంలో పట్టణ ప్రముఖుడు ఒకరు నిర్వహిస్తూ అద్దె చెల్లింపులలో అవకతవకలు జరిగినట్లు బోర్డుకు ఫిర్యాదు అందడంతో 2022 అగస్టు నెలలో విచారణ జరిపి మూడు రోజుల్లోగా అద్దె బకాయిలు సంబంధిచిన వివరాలు , రశీదు బుక్ షాపుల నిర్వహణ రికార్డులను సమర్పించాలని అదేశించామన్నారు. సంబంధిత నిర్వాహకులు ఒక నెల లోగా రికార్డు సమర్పిస్తామని గడువు తీసుకోవడం



జరిగిందన్నారు. నేటి వరకు షాపుల అద్దె బకాయిలు తదితర వివరాల సంబంధించిన ఎలాంటి రికార్డు, రశీదుబుక్‌లు, బ్యాంకు అకౌంట్స్, డాక్యుమెంట్స్ తదితర వివరాలు ఏవి సమర్పించలేదన్నారు. వక్ఫ్‌బోర్డు సిఈవో అదేశానుసారం సమగ్ర విచారణ జరుపుతున్నామని నివేదికను సిఈఓకు అందజేస్తామన్నారు. షాపులను స్వాధీనం చేసుకున్నామని, ఇక నుంచి వక్ఫ్‌బోర్డు పర్యవేక్షణలో షాపుల నిర్వహణ ఉంటుందన్నారు. ఎప్పటి నుండో తక్కువ అద్దెలపై ఉంటున్నారన్న విషయాన్ని నివేదిక సిఈఓకు సమర్పిస్తామని తెలిపారు. దుకాణాలకు తిరిగి టెండర్ విషయం బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. అయన వెంట వక్ఫ్‌బోర్డు అడిట్ ఇన్స్‌పెక్టర్ షేక్ మహిమూద్, సర్వేయర్ సుజాత్‌అలీఖాన్, రెంట్ కలెక్టర్ జానీ, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్యామ్‌లున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో శనివారం అర్ధరాత్రి అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీఢీకొని కొండమడుగు శివ(38) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన శివ తన సొంత డిసిఎంలో అంధ్రప్రాంతానికి వెళ్తుండగా మిర్యాలగూడ పట్టణ శివారులోని ఖలీల్‌దాబా సమీపంలో డిసిఎం నిలిపి ట్రైర్లలో రాళ్లు తీస్తుండగా గుంటూరు వైపు వెళ్తున్న మరో లారీ బలంగా ఢీకొట్టడంతో ముందు టైరు కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎ7స్ఐ శ్రీనునాయక్ తెలిపారు.




# ఉద్యోగ భద్రత కల్పించాలి

*త్రిపురారం,30సెప్టెంబర్,ప్రభాతవార్త:*




చాలీచాలని వేతనంతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గత 18ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత, వేతన పెంపు తదితర డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలంటూ ఆశాకార్యకర్తలు చేపట్టిన సమ్మె శనివారానికి 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎస్‌కె.సలీమా, విజయ, కళ్యాణిలు మాట్లాడుతూ శ్రమ దోపిడికి గురవుతున్న తమను ప్రభుత్వం గుర్తించి హెల్త్ కార్డులు, జాబ్ చార్ట్‌లను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మంజుల ,సత్యవతి, సుజాత, సాలి,సీత, ప్రేమలత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా విఘ్నేశుడి శోభాయాత్ర

*త్రిపురారం,30సెప్టెంబర్,ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని బొర్రాయి పాలెం గ్రామంలో బ్లూస్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు గత 13రోజులుగా అశేష భక్తజనకోటి పూజలు అందుకున్నారు. స్వామివారికి నిత్య నివేదనతోపాటు, దాతల సహకారంతో ఘనంగా మహాన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. శనివారం రాత్రి కార్యక్రమ నిర్వాహకులు గణేష్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువతీ యువకులతో పాటు ,వయోబేధం లేకుండా అందరూ ఆటపాటలతో శోభాయాత్రలో పాల్గొని గణేష్‌మహారాజ్‌కి జై ,వెళ్లిరావయ్య గణపయ్య, మీ చల్లని దీవెనలు మాకంటూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎర్రబోయిన నర్సయ్య, జానపాటి మధు యాదవ్, దానావత్ మస్రియా నాయక్, కొండ రమేష్, ధనావత్ రవి, ఎర్రబోయిన సైదులు, ఎల్లయ్య, ఎర్రబోయిన రవి, శంకర్, వెంకటేశ్వర్లు, జాను,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి వెంకయ్య చేసిన సేవలు చిరస్మరణీయం

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

ఎస్సి ఉద్యోగుల సంక్షేమం, హక్కుల కొరకు మిర్యాలగూడ డివిజన్ ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శిగా ఉబ్బపల్లి వెంకయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని సంఘం అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్ అన్నారు. శనివారం హక్కుల నేత ఉబ్బపల్లి వెంకయ్య దశదినకర్మలో సంఘం నాయకులతో కలిసి అయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మడుపు సైదులు, కొత్తపల్లి బాబురావుతో కలిసి అయన మాట్లాడుతూ ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శిగా దీర్ఘకాలం పనిచేసిన అయన వారి హక్కుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నపాంగు గోపయ్య, పిడి ఎడ్విన్, మట్టయ్య, రావిరాల అంజయ్య, గుడిపూరి శ్రీనివాసులు, కృష్ణ, జెట్టిదాసు, లక్ష్మణ్, సైదులు, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

<u>పెన్‌పహాడ్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u> మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకోగా సమ్మెకు ఉద్దేశించి మాట్లాడుతూ 2022 మార్చి 15న స్వాతంత్ర్య రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న బోజన కార్మికులకు రూ. 2000 వేతనం పెంచుతానని హామీ ఇచ్చి నేటికి అమలు చేయకపోవడం బాధాకరమని జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఏజెన్సీలకి గ్యాస్ అప్లై చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే



చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం కార్మికులు అమ్మని వెంకటమ్మ, సరస్వతి, మానస, ధనమ్మ, పద్మ, గోవిందమ్మ, సాయమ్మ, రోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆజాదిక అమృత మహోత్సవం

<u>ఆలేరు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u> భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పేదల హక్కుల కోసం నిజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం గ్రామీణ భూసామ్య దొరల దౌర్జన్యాల అంతం కోసం జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అలనాటి పోరాటయోధులను స్మరించే బాగంగా గౌరవ బారత ప్రధాని ఆజాదిక అమృత మహోత్సవం ముగింపు కార్యక్రమాల సందర్భంలో దేశంలోని అన్ని ప్రాంతాల, స్వాతంత్ర సమరయోదులు పోరాటం చేసిన ప్రాంతం నుండి పోరాట యోధులు నడిచిన నేల నుండి మట్టిని సేకరించి డిల్లీకి పంపవలసిందిగా ప్రధానమంత్రి ఆదేశానుసారంగా శనివారం కొలనుపాక గ్రామంలో శ్రీ బెల్లంకొండ మాదవులు, అనంతుల రాఘవరెడ్డి, నడిచిన నేల నుండి పోస్టల్ శాఖ తరఫున పోస్టల్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీ భూమయ్య మట్టిని సేకరించడం



జరిగినదని దీనిని డిల్లీకి పంపించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీపీఎం శ్రీకాంత్, కొలనుపాక గ్రామ కార్యదర్శి రామకృష్ణ, రాఘవపురం కార్యదర్శి తిరుమల చారి, ఏబీపీఎం అరుణ్‌కుమార్, ఎంఎ బాలకృష్ణ, బోగ శ్రీనివాస, నల్లగొని బలరాంగౌడ్, బండి రమేష్, మాసాపేట నరేందర్, తీరాల శంకర్, బొమ్మన కార్తీక్, బైరి కాలందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

<u>మోతె, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u> ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలోనే గిరిజన తండల రోడ్లకు మహర్దశ రావడం జరిగిందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మోతె మండలం నరసింహాపురం గ్రామం నుండి రంగాపురం తండాకు రూ.2.10 కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను శంకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.కోట్లతో నియోజకవర్గంలో తండాలకు బీటీ రోడ్లు మంజూరు కావడం జరిగిందని, రవాణా వ్యవస్థ మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం బీటీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు



ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడికి పంపాలి

<u>మోతె, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u> బడి ఈడు పిల్లలను తప్పక బడికి పంపించాలని తాసిల్దార్ యన్‌టి ప్రకాష్‌రావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని సర్వారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం అధికారులు నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడికి పంపకుండా వారితో వెట్టిచాకిరి చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, వృద్ధులను వారి పిల్లలు సరిగా చూసుకోకపోతే వారిపై కేసు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. బాల్యవివాహాలు చేయవద్దని 18 సంవత్సరాలు నిండిన తరువాత అమ్మాయికి పెళ్లి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపీఈఓ హరిసింగ్‌నాయక్, కార్యదర్శి రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

<u>మోత్కూరు (ప్రభాతవార్త):</u> రాగి బావి గ్రామంలో శుక్రవారం జినుకల ఐలయ్య పురుగుల మందు తాగి మరణించినందున ఇట్టి విషయాన్ని తెలుసుకుని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మృతుని భార్య పద్మకి రూ.10వేలు దహన ఖర్చుల నిమిత్తం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మందర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొండ సోమల్లు, అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగల్ల విష్ణుమూర్తి, గ్రామశాఖ అధ్యక్షులు పసునూరి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు పసునూరి సోమిరెడ్డి, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఎన్నం మధుసూదన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పులుగం దామోదర్ రెడ్డి, సాయిలు మచ్చగిరి, రాములు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టండి

<u>మోత్కూరు (ప్రభాతవార్త):</u> స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘా రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ.. బతుకమ్మ దసరా ఉత్సవాలు దగ్గరలో ఉన్నందున, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండుట కొరకు ప్రతి వార్డులో, మురికి కాలువలలో బ్లీచింగ్ చల్లుటకు నిర్ణయించనైనది, బతుకమ్మ, దసరా పండుగను అన్ని సదుపాయాలతో పూర్తి చేయవలసినదిగా తీర్మానించనైనది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



# అసత్య ప్రచారాలు మానుకోవాలి

<u>మోతె, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u>



పులి ఉందంటూ చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ అధికారులు మురళి, వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని సర్వారం గ్రామంలో పులి సంచరించిందంటూ పారెస్ట్ అధికారులకు గ్రామస్తులు తెలపడంతో అధికారులు వచ్చి పరిశీలించారు. పులి సంచరిస్తే జంతువులపై దాడి చేస్తుందని గుర్తించాలన్నారు. ఎక్కడ అటువంటి ఆనవాళ్లు కనపడలేదని అధికారులు తెలిపారు. ప్రజలను అనవసరంగా భయభ్రాంతులకు గురి చేయొద్దు అన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై చొరవ చూపండి: హరిశంకర్‌గౌడ్

<u>ఆలేరు, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u>



రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్, ద్వితీయ మహాసభ జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ బాబా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరేస్, అంబికా, లావణ్య, శనిగరం శ్రీనివాస్, చింతకింది వెంకటేష్, కృష్ణ, జహాంగీర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపం చెంది యువకుడి ఆత్మహత్య

<u>పెన్‌పహాడ్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):</u> దుర్భాషలాడారని మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గూడెపుకుంట తండా గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దరావత్ సుశీల, దరావత్ నాగునాయక్, దరావత్ లింగ అనే వ్యక్తులు బూతులు వల్లించి దుర్భాషలాడి అవమానపరిచారని మనస్తాపం చెంది



మృతుడు హుస్సేన్ మాచవరం గ్రామ శివారులో పురుగుల మందు సేవించి తోటి మిత్రులకు చరవాణి ద్వారా సమాచారం పంపించడంతో తోటి మిత్రులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని 108 ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. మృతుని తల్లి జరుపుల కాంతి ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సుశీల, నాగునాయక్, లింగాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దరఖాస్తు చేసిన రజకులందరికీ రూ.1లక్ష రుణ వెంటనే అందించాలి



**మోత్కూరు ప్రభాతవార్త:**

మోత్కూరు మున్సిపల్ పట్టణంలో మెడ్రన్ దోబిఘాట్ నిర్మాణం పనులు పరిశీలిస్తున్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య సందర్భంగా మాట్లాడుతూ.. వృత్తి ఆధునికరణ ఉపాధి కల్పన కోసం ఆధునిక యంత్ర పరికరాలతో కూడిన మెడ్రన్ దోభీఘట్ల ప్రభుత్వం నిర్మిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి కల్పన కోసం ఉపయోగించాలని కోరారు. కుల వృత్తుల పథకం దరఖాస్తు చేసిన రజకులందరికీ రూ.1లక్ష రుణ వెంటనే అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. 50 ఏళ్లు నిండిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని చదువుకున్న పిల్లలకు బీసీ రిజర్వేషన్లు అన్ని రంగాల్లో అమలు చేసి విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోడ్డుపల్లి మైసయ్య, యాకయ్య, లక్ష్మయ్య, సతీష్, కుసంపెల్లి ఉప్పలయ్య, కృష్ణ, బోడ్డు పిల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె 20 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు గ్రాట్యూటీ అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హె.ల్పర్స్ జ్యోతి శ్యామల, పి.సునీత, స్వరూప, కే.సుజిత, లావణ్య, రజిని, భాగ్య, స్వప్న, క్రాంతి, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం అందజేస్తాం



**మోటకొండూర్ ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి లబ్ధిదారులకు గృహలక్ష్మి పతకం అందిస్తామని, గృహలక్ష్మి పథకం అంచెలంచెలుగా అర్హులందరికీ వర్తింపచెస్తామని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆమె మోటకొండూర్ మండల కేంద్రంలోని మహలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గృహలక్ష్మి పథకంలో మంజూరైన 304 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గృహలక్ష్మి, దళితబంధు, బిసి బంధు లాంటి పథకాలు నిధుల లేనీ కారణంగా అందరికీ ఒకేసారి ఇవ్వలేక పోతున్నామని, విడతలవారీగా అందరికీ అందిస్తామని తెలిపారు. రైతులకు రుణ మాఫీ కూడా అంచెలంచెలుగా అందరికీ వర్తింప చేస్తున్నట్లు తెలిపారు. త్రాగునీరు, సాగునీరు అందించే ప్రబుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబాన్ని కేసీఆర్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రుణమాఫీ విషయంలో రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీటీసీలు పన్నాల అంజిరెడ్డి, పోలపల్లి జ్యోతిలక్షనఇమ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, బురాన్, మండల మహిళా అధ్యక్షురాలు బోలగాని నాగమణి, ఎంపీడీఓ వీరస్వామి, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతిలాల్, ఆర్ఐ సునీల్‌కుమార్, సర్పంచులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంత్రి రాజు, స్థానిక సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, చామకూర అమరేందర్ రెడ్డి, ఆడెపు విజయ, వినోద సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి అద్భుతం, మరిన్ని వసతులు కల్పించాలి



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి ఆలయం బగుందని, పురాతనమైన ఈ ఆలయాన్ని పెద్ద ఎత్తున నిర్మించడడం, పునర్ నిర్మించడం సంతోషకరమని, అయితే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని బీజేపీ సెంట్రల్ కోఆర్డినేటర్ తెలంగాణ న్యూఢిల్లీ కార్యాలయం నూనె బాలరాజు అన్నారు. శనివారంఆయన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. యాదాద్రిలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని, కేంద్రం కూడా యాదాద్రి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు. రాయగిరి రైల్వే స్టేషన్‌ను మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నామని అన్నారు. పురాతనమైన ఈ ఆలయం ఎంతో మహిమాన్వితమైందని, భక్తుకులకు కొంగుబంగారంగా వెలసిల్లే ఈ ఆలయం కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకొని మరింతగా అభివృద్ధి చేస్తామని ఆయన అనానరు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన స్వయంవరం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వేద ఆశీర్వచనం నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మల్లెపల్లెని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**వలిగొండ ప్రభాతవార్త:**

వలిగొండ గ్రామపంచాయతీ మల్లెపెల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం గ్రామస్తులు జల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. వలిగొండ గ్రామపంచాయతీలో ఉంటే మా ఊరు అభివృద్ధిలో చాలా వెనుక పడుతుందని, గ్రామ ప్రజలు అందరూ కుడి మాకు కూడా ప్రత్యేక పంచాయతీ కావాలని గ్రామ సభ నిర్వహించుకొని గ్రామ పంచాయతీ తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ పల్లెకర్ల భాగ్యమ్మ రాజు, వార్డు సభ్యులు ఈతాప నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ రేగు కొమరయ్య, మత్స్య సహకార సంఘ అధ్యక్షుఉ బుంగపట్ల రామచంద్రు, మాజీ వార్డు సభ్యులు మల్ల రాములు, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ యర శ్రీశైలం, బల్ నరసింహ, జన్ని పాండు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి



వార్త

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలానికి చెందిన 8 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం దీపికాకు 55 వేలు, పలుగుల చిన్న రాములుకు 22,500, మాదాపూర్ గ్రామానికి చెందిన బి.వెంకటేశంకు 25వేలు, మాదాపూర్‌కు చెందిన ఎల్.రమ్యకు 60వేలు, బద్దు తండాకు చెందిన జి.కిషన్‌కు 20 వేలు, బాబులు నాయక్ తండాకు చెందిన భూమికాకు 60వేలు, గంధమల్లకు చెందిన బి.కనకయ్యకు 45 వేలు, గంధమల్లకు చెందిన కనకకమ్మకు రూ.35వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల సెక్రటరీ జనరల్ షగర్ల పరమేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కనుక నాగరాజు, మాజీ సర్పంచ్ తడక బాలరాజు, కోఆప్షన్ సభ్యుడు కొక్కొండ సత్తయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు సమితి సభ్యుల నియామకం పట్ల హర్షం

**మోత్కూరు ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ డైరెక్టర్ జంగ శ్రీనును మండల మాజీ మహిళా అధ్యక్షురాలు దబ్బెట్టి శైలజను యాదాద్రి భువనగిరి జిల్లా రైతుబంధు సమితి జిల్లా సభ్యులుగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నియమించడం పట్ల మండల మహిళా నాయకురాలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో జంగ శ్రీను దబ్బేట శైలజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లం అనిత, పట్టన బిఆర్ఎస్ అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి, మండల మహిళా నాయకురాలు మొగుళ్ల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## భీమా శంకర్ జ్యోతిర్లింగం దర్శనం చేసుకున్న నిమజ్జన బృందం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధుని నిమజ్జనానికి బయలుదేరిన బృందం శనివారం మహారాష్ట్రలోని జ్యోతిర్లింగం భీమాశంకర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రపత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నాళ్ళ శేఖర్, బెజగం నాగభూషణం, బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్, నంగునూరు రాజు, గంగిశెట్టి ఆరజు, బెజుగం శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు.

# సంఘం నుంచి రైతులకు రూ.26 కోట్ల రుణాలు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం సంఘ అధ్యక్షులు కాకునూరి శంభిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి గుమ్మిత వెంకటరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం నుంచి రైతులకు రూ.26 కోట్లు రుణాలు అందజేశామని, సంఘం నుంచి రూ.11 కోట్లు డిపాజిట్ సేకరించామని, రైతులు పండించిన ధాన్యం నిల్వ చేసుకునేందుకు రెండు గోడౌన్‌లు నిర్మించామని, సాధ్యమైనంత త్వరలో జనరిక్ మెడికల్ షాప్, ఎల్‌పిజి గ్యాస్ విక్రయకేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్లను ప్రారంభిస్తామని, మేళ్ళచెరువు సహకార సంఘం జిల్లాలోనే అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్



షేక్ మహమూద్, డైరెక్టర్లు చినపంగు పద్మ, శాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకర హనుమంతు, బుస్సా ఉపేందర్, ముడెం మంగమ్మ, నర్సింహారెడ్డి, బేత రాంరెడ్డి, ముత్తినేని పూర్ణచందర్‌రావు, బాణోతు బాబునాయక్, గుగులోతు బాలునాయక్, పెద్ద సంఖ్య లో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సత్వర సేవలందించడమే ధ్యేయం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రైతులకు సత్వర సేవలందించడమే ధ్యేయం అని పెంచికల్‌దిన్న సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్ అన్నారు. శనివారం పెంచికల్‌దిన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘపరిధిలోని రైతులకు సకాలంలో సేవలందించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ఇచ్చిందని, రైతులకు వచ్చిన రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొర్రెలు, బర్రెలు,ట్రాక్టర్లు, కోత మిషన్లకు సంబంధించి దీర్ఘకాలిక



రుణాలు కూడ సహకార సంఘాల ద్వారా అతి తక్కువ వడ్డీతో ఇస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్, డైరెక్టర్లు లలిత, హరీష్, శ్రీధర్, ఉప సర్పంచ్ వెంకటి, రైతులు మురళి, శ్రీనివాస్, పెద్ద నరస్య్య,చిన్న సోములు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసన

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా దేశవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం రాత్రి 7 గంటల నుండి 7.5 వరకు నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద దప్పువాయిద్యాలతో చప్పట్లతోచప్పట్లతో నిరసన తెలిపారు. చంద్రబాబునాయుడిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి రమేష్, మండల, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, పొనుగోటి జంగారావు, సుంకర క్రాంతికుమార్, వేమూరి నాగవేణి నారాయణ, పాతూరి శ్రీనివాస్, సుంకర ప్రదీప్తి, పచ్చ



వెంగళరావు, అల్లు నాగభూషణం, అల్లు లక్ష్మి, మాల్యాద్రి, రోశయ్య, చిన్నయ్య, తిరుపతయ్య, సుబ్బారావు, అన్నపూర్ణ చౌదరి, రమణమ్మ, పద్మ, చిట్టిబాబు, కిశోర్, సురేష్, నరేందర్, బాబూరావు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

చింతలపాలెం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జువారి సిమెంట్ ప్లాంట్ హెడ్ గోపాలకృష్ణమూర్తి అన్నారు. శనివారం మండలపరిధిలోని దొండపాడు ఉన్నత పాఠశాలలో 160 మంది పిల్లలకు, గాంధీనగర్ తండా పాఠశాలలో తానా బజార్, ప్రాథమిక పాఠశాలలో, మిట్టగూడెం ప్రాథమిక పాఠశాలలో, దొండపాడు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో, దొండపాడు ఎస్టి కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థుల అభ్యున్నతికి జువారి పరిశ్రమ ఎపుడు సహకరిస్తుందన్నారు. ఈ పంపిణీ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో చేపట్టినట్లు తెలిపారు. అ నంతరం ప్లాంట్ హెడ్ ఆర్.పద్మాపాటిల్



మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఫోకస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జువారి సిమెంట్ ప్లాంట్ హెడ్‌జి. గోపాలకృష్ణమూర్తి, ప్లాంట్ హెచ్ఆర్. హెడ్ పద్మాపాటిల్, సీనియర్ మేనేజర్ కరణం లుగే ఒద్ది పిళ్ళే, సర్పంచ్ బాణోతు అరుణ, షేక్ ఖాసిం, హెడ్‌మాస్టర్లు రామకృష్ణారెడ్డి(గాంధీనగర్‌తండా), నాగేశ్వరరావు,సైదులు, నరసయ్య, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు రాజ్యాధికారం కోసం పోరాడాలి

మఠంపల్లి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని బిసిలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటి కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శనివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో 7 శాతం ఉన్న అగ్ర వర్ణ కులాల్లో 2 శాతంకు మించి పేదలు లేరని, విద్యా ఉద్యోగాలలో అగ్ర వర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు వారి మాదిరిగానే రిజర్వేషన్లు కల్పించాలని, ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజలైన బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ లేకపోవడం రాజాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్లు పోను విద్యా, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక పారి శ్రామిక రంగాల్లో మిగతా 50 శాతం రిజర్వేషన్లను జనరల్ కోటాలో ఆధిపత్య కులాలవారే అనుభవిస్తున్నారని వారికి మరో 10శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఏముందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే బిసి జనగణన చేపట్టి మహిళ రిజర్వేషన్ బిల్లులను ఈ ఎన్నికల నుంచే అమలయ్యేలా చూడాలని అందులో 52 శాతం బిసి మహిళలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి చేనేత కార్మికుల వినతి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

శనివారం పోచంపల్లి చేనేత సహకార సంఘం మహాసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేయడం జరిగింది. సహకార సంఘాల్లో సభ్యులు మరణించిన వారి కుటుం బంలో ఒకరికి సభ్యత్వం ఇవ్వాలని, అలాగే



చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాల ఎలక్షన్‌లు నిర్వహించాలని, పలు సమస్యలు చేనేత శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజవర్గ బీఆర్ఎస్ చేనేత సెల్ అధ్యక్షులు అంకం పాండు, చేనేత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీశైలం, చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బోడ దయానంద, బీఆర్ఎస్ చేనేత సెల్ కార్యదర్శి కల్వకుంట రమేష్ కలిసి వినతిపత్రం అందజేశారు.




## సర్పంచ్ కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే శానంపూడి

మేళ్ళచెరువు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో స్థానిక సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి తల్లి పందిళ్లపల్లి శంభమ్మ (90) గుండెపోటుతో మృతి చెందగా అంతిమ యాత్ర కార్యక్రమాలలో శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని నివాళులర్పించి సర్పంచ్ కుటుంబాన్ని ఓదార్చారు. శంభమ్మ అంతిమ యాత్ర, దహన సంస్కార కార్యక్రమాలలో భారీ సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంఎల్ఏక్యాంప్ కార్యాలయం నందు మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డు, అంబేద్కర్ కాలనీకి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంఎల్ఏ శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను, వివిధ కులవృత్తులను ప్రోత్సహిస్తూ వెనుకబడిన వర్గాలను ఆదుకుంటూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరుకు దరఖాస్తుల స్వీకరణ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని సీతారామస్వామి గుట్ట లే అవుట్ వద్ద గల వెయ్యి సింగిల్ బెడ్‌రూం ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక కొరకు అక్టోబర్1 నుండి 4 వరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరకాస్తులు స్వీకరించబడుతున్నట్లు తహసిల్దార్ నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆర్ఎంపి అధిక డోస్ ఇవ్వటం వలన వైద్యం వికటించి మహిళ మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్‌లో జరిగింది. ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాలప్రకారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ధేనుమకొండ పద్మ (40) గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక ఆర్ఎంపి తంగెళ్లపల్లి రమేష్ వైద్యం చేస్తున్న సమయంలో 29న ఉదయం 8 గంటలకు ఫిట్స్ రావడంతో హుజూర్‌నగర్‌లోని సిరి హాస్పటల్‌కు తీసుకెళ్లగా విషమంగా ఉండటంతో ఖమ్మంలోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించిందని డాక్టర్లు చెప్పారని, ఆర్ఎంపి ఎక్కువ డోస్ ఇవ్వడం వల్లనే పద్మ చనిపోయిందని కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గణేషఉత్సవాలలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

మోటకొండూరు ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా పూజలు నిర్వహించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి, సిరబోయిన మల్లేష్ యాధవ్, భాస్కరుని రఘునాధరాజు, రేగు శ్రీనివాస్, రాజీవ్ నగర్ కాలనీ రాజీవ్ యూత్ సభ్యులు, కాలనీ వాసులు, ప్రముఖులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే సొసైటీ లక్ష్యం




**తుంగతుర్తి 30 ప్రభాతవార్త**

రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రైతు సేవా సహకార సంఘం పనిచేస్తుందని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ సింగిల్‌విండో చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాజన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు 351 మంది రైతులకు ఒక కోటి 70 లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. ఇంకా రుణమాఫీ జరగని రైతులకు త్వరలో రుణమాఫీ జరుగుతుందన్నారు. రుణాలు పొందిన రైతులు అసలు చెల్లించకుండా కేవలం వడ్డీ మాత్రమే చెల్లించాలని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే మూడు శాతం రాయితీ లభించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. సొసైటీని బలోపేతం చేయడంలో పాలకవర్గం కృషి చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సకాలంలో అందించేందుకు సొసైటీ పాలకవర్గం కృషి చేసిందన్నారు. ఇప్పటి వరకు రైతులకు 8 వేల బస్తాల యూరియాతో పాటు 300 బస్తాల డిఏపి రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచడం జరిగిందన్నారు. ఈ మేరకు సొసైటీ ఆదాయ వ్యయాలను సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ మోదెం శ్రీలత, సిఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్‌తో పాటు సొసైటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**జాజిరెడ్డిగూడెం 30 ప్రభాతవార్త**

పంచాయతీ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు, గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచాయతీ ఆర్‌జిఎస్‌ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేలు, జూనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సూర్యాపేట జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జి.శ్రీనివాస్ అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ 8 నుండి 10 గ్రామపంచాయతీ పనులు చేస్తున్నారని ప్రభుత్వానికి కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు నివేదికలు ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా అందజేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పల్లె ప్రగతి 1,2,3,4 మరియు ఇతర పథకాలను విజయవంతం చేశారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు పే స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత



కల్పించాలి. మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా కల్పించి, ఈపిసిఓలకు ఆరోగ్య భద్రతను కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులను సహకారంను ఈ పంచాయతీ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ ఆపరేటర్ సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షం, ప్రధాన కార్యదర్శి ఏలేశ్వరరావు, శేషు, సురేష్, సైదయ్య, మహేష్, సందీప్, రెహమాన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత

**అడ్డగూడూరు 30 ప్రభాతవార్త**

వైద్య సేవలు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మోత్కూరు మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోత్కూర్‌కు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తానని తుంగతుర్తి ఆశీర్వాద సభలో మంత్రి హరీష్‌రావు ప్రకటించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద వారికి ఆపదొస్తే దీనమైన పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. కానీ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ కృషితో మోత్కూరు ప్రాంత పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం 10 పడకల ఆరోగ్య కేంద్రంగా ఉన్న దానిని 30 పడకల ఆసుపత్రిగా మారిస్తే మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూర్(ఎం) ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.



# అక్రమ కేసులు బనాయించడంతోనే బిఆర్ఎస్ నుంచి బయటకు

**సూర్యాపేట,సెప్టెంబర్30(ప్రభాతవార్త;**

ఉమ్మడి నల్లగొండ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బహుజన కులాల అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడంతో జానయ్య పై విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి స్వల్ప కాలంలోనే డెబ్బై కి పైగా అక్రమ కేసులు మోపి పార్టీలో అణచివేత ధోరణి పెరుగుతుందని పార్టీ పరంగా జరిగే సమావేశాలకు మాకు ఎలాంటి సమాచారం అందడం లేదని బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేకనే ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తల తోరాజీనామా చేస్తున్నట్లు 13వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో వట్టే జానయ్య యాదవ్ నివాసంలో శని వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్నామని కార్యకర్తలు మాకు అండగా ఉంటున్నారని కారణంతో ఎన్నికల్లో పోటీ చేస్తానని ఒక్క మాట అన్నందుకే బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని ఇబ్బందులకు గురి చేయడం శోచనీయమని అణచివేత నిర్బంధాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చని పోటీ చేయవద్దని నిర్బంధం మోపటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఏ పార్టీలో చేరేది ప్రస్తుతం



నిర్ణయించుకోలేదని కార్యకర్తల అభీష్టం మేరకు త్వరలో ఏ పార్టీ లో చేరే నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పనిచేసే వారికి ఎలాంటి పదవులు లభించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినవారిలో మాజీ ఎంపీపీ భూక్యాకాంత, మాజీ ఎంపిటిసి ముక్కాల పద్మ, ఎల్కారం మాజీ సర్పంచి మోదాల సైదమ్మ, బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట పట్టణ ఉపాధ్యక్షులు మహ్మద్ చాంద్ పాషా, సూర్యాపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు కుంభం వెంకన్న యాదవ్, పెన్ పహాడ్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, పిల్లలమర్రి శివాలయం మాజీ చైర్మన్ వల్లాల సైదులు, రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాల సైదులు, దురాజ్ పల్లి పెద్దగట్టు మాజీ డైరెక్టర్ చింతకాయల జానయ్య, వీరితోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వారిలో సుమారు 200 మంది ఉన్నారు.

# అక్రమ అరెస్టుకునిరసనగా మోత మోగిద్దాం

**నడిగూడెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని కాగితారామచంద్రాపురం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు మోత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. నారా బ్రాహ్మణి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అక్రమ అరెస్టులతో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం సాధించేదేమి లేదన్నారు. చంద్రబాబుకు మద్దతుగా కార్యక్రమాన్ని చేపట్టి నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ జహీర్, గ్రామశాఖ నాయకులు చక్రాల పిచ్చయ్య, రఫి, రాము, నర్సయ్య, జానీపాషా, సాయి, రామకృష్ణ, నగేష్, లింగయ్య, గణేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త



# సకాలంలో పశువులకు వ్యాక్సినేషన్ చేయాలి

**తుంగతుర్తి 30 ప్రభాతవార్త**



ప్రస్తుల సీజన్‌లో పశువులకు సోకే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు సకాలంలో వ్యాక్సినేషన్ వేయాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలను సందర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పశువులకు లంపి స్కిన్ డిసీస్ వచ్చే అవకాశం ఉందని వ్యాక్సినేషన్ పశువులకు వేయాలని అన్నారు. వైట్ క్యాటిల్‌లో వచ్చే లంపి డిసీస్ ప్రమాదకరమైందని ఈ వ్యాధికి వ్యాక్సినేషన్ ముందుగా వేయకపోతే పశువులు మరణించే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. పశు పోషకులకు ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిప్రసాద్, సిబ్బంది సుష్మ, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**తిరుమలగిరి 30 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామాన్ని లయన్స్ క్లబ్ దత్తత గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం టిపిన్, మధ్యాహ్నం భోజనం హాస్పటల్స్, అనాధ ఆశ్రమాలు పేద వారికి సహాయం చేస్తున్నామని ఆయన అన్నారు. ఆయన వెంట లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, సభ్యులు లక్ష్మణ్, గణేష్, మురళి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**జాజిరెడ్డిగూడెం 30 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గోగుల శ్రీనివాస్, నర్సింగ లింగయ్య, బొల్లెపల్లి సత్తయ్య, చల్ల విజయ్, భిక్షం, మహేష్, రాకేష్, మహిళలకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, యాదయ్య, వెంకన్న, మురళి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలు, ఆశావర్కర్ల ధర్నాకు సంఘీభావం తెలిపిన

## ...రాజగోపాల్‌రెడ్డి

*మర్రిగూడ,30సెప్టెంబర్,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గత 20రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్‌కు అదేవిదంగా ఆరురోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ఆశావర్కర్లకు శనివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ,వారి న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించినట్లైయితే ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని , అంగన్వాడీ , ఆశా వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హామి ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ , మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య, జిల్లా నాయకులు విన్నమనేని రవీందర్ రావు, మాజి ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, మండల




నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్,మర్రిగూడ మండల అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ నాయకురాలు ఆర్.శోభ, కె.రజిత, శోభారాణి, సువర్ణ, విజయశ్రీ,ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత , ఏర్పుల పద్మ, బి.అరుణ, కళమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

## .....టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి

*చండూరు,30సెప్టెంబర్,ప్రభాతవార్త:*

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్ చలమల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి గిరిబాబు , చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఏఐటియుసి మండల అధ్య క్షులు దోటి వెంకన్న, జిల్లా మాజి అధ్యక్షులు నలపరాజు సతీష్, సిఐటియు మండల అధ్యక్షులు ధనుంజయ్‌గౌడ్ , కాంగ్రెస్‌మండల అధ్య క్షులు ధనుంజయ గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగూరి యాదయ్య, చండూరుపట్టణ యూత్ అధ్యక్షులు అనంతుల నరసింహ,



మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల విష్ణు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదక్, బెల్లంకొండ శేఖర్, ఖలీల్, ఆవుల అశోక్,రాపోలు వెంకటేశం, చొప్పరి లింగయ్య, సిలిమాల రాజు, చొప్పరి రాజు, ఆవుల మనోహర్,రాసాల లింగస్వామి, గుణమల సైదులు, ఇటుక శ్రవణ్,నర్సి రెడ్డి గండు కేశవులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు,తదితరులు పాల్గొని అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు.

# భారీగా తరలిన కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు

*కొండమల్లేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి పట్టణకేంద్రంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షకు భారీగా తరలివెళ్లారు కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ ఇందిరాపార్క్ దగ్గర నిర్వహిస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షకు కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం నుండి భారీగా తరలివెళ్లినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో వూరె జనార్ధన్, గౌరు వెంకటేశ్వర్లు,చందా ధనుంజయ, మిర్యాల శ్రీనివాసులు,



బూరుగు హరిప్రసాద్, ముచ్చర్ల కర్ణాకర్, అంకిశెట్టి శేఖర్, కొత్త వెంకటేశ్వర్లు, దొడ్డి కృష్ణయ్య, మారం వెంకన్న, గౌరు గోపాల్, బచ్చు శ్రీనివాస్, సోమా జగన్, అలంపల్లి ధనయ్య, బొడ్డు కృష్ణయ్య, గుమ్మడవల్లి జనార్దన్, కండె శ్రీనివాస్, కలకొండ శ్రీనివాస్, అంజన్ కుమార్,బండారు లక్ష్మణ్ తదితరులు వెళ్లారు.

# తలసేమియా బాధితులకు రక్తదాన శిబిరం

*కొండమల్లేపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త*

ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ ఏఐఎస్ఎస్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కొరకు శనివారం కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరన్ని కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు నిర్వహించారు. ఈరక్తదాన శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, ఏఐఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రామవత్ సేవనాయక్ కలిసి ప్రారంభించారు.ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ సురేష్ యేకుల పాల్గొన్నారు. దాదాపు 20 మంది యువకులు స్వచ్ఛందంగా తమ రక్తాన్ని దానంచేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (దేవరకొండ) సిబ్బంది మహమ్మద్ రఫిక్, మహమ్మద్ హాలీం, చారి, కవిత, నిత్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్స హంగా రక్తదానం చేస్తున్న యువకులకు బిస్కెట్, ఎనర్జీ డ్రింక్‌లను ఏఐఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రామవత్ సేవానాయక్ అందజేశారు.



# స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

*నాగార్జునసాగర్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*




స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో భాగముగా నందికొండ పురపాలక సంఘం పరిధిలో ఏక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమమును 12వవార్డులో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమమును ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణఅనూషరెడ్డి, చైర్‌పర్సన్ సలహాదారు కర్ణ శరత్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ ఐలయ్య, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కమీషనర్‌కు వినతి

*చండూరు,30సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని,పైరవీలకు తావు లేకుండా అర్హులందరికీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి రఫీ, చండూరు మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఇడికుడ నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి శ్రీనివాసులు,వేంపాటి సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 30:*



37వ నేషనల్ షోటోకాన్ కరాటే తార్ కప్ 2023 సిద్దిపేటలో జరిగిన కరాటే పోటీలలో హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యారు లకు సీహెచ్ సాన్విక, బి.లక్ష్మివాగ్దేవి, జి.హిమవంత్‌లు రెండు బంగారు పథకాలు, ఒక వెండి పథకాలను సాధించారు. ఈసందర్భంగా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, స్కూల్ అడ్మిన్ ఇన్‌చార్జ్ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రభాకర్, కరాటే మాస్టర్ సైదులు, తెలంగాణ కరాటే చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, జిల్లా కరాటే డైరెక్టర్ దాసోజు నర్సింహాచారిలు విద్యార్థులను అభినందించారు.

# దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

## అక్టోబర్ 2న ఆందోళన టీయుడబ్ల్యూజె ఐజెయు

## బద్దం జానయ్య, శిరసనవాడ గిరి

*తిప్పర్తి, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:*

దేశంలో మీడియా రక్షణచట్టాన్ని అమలు చేయలని తిప్పర్తి మండల టియుడబ్ల్యూజె ఐజెయు మండల అధ్యక్షులు బద్దం జానయ్య, శిరసనవాడ గిరి తిప్పర్తిలో వారు అన్నారు. మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడిటెడ్ జర్నలిస్ట్‌లకు రైల్వే పాస్‌లను పునరుద్దరించాలనే డిమాండ్లతో గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2న, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని రాష్ట్రంలో జర్నలిస్టులు విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అక్టోబర్ 2న నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, నియోజకవర్గ మండల కేంద్రాల్లో ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు వెంకట్, రాగి మురళి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జిల్లాకు మంత్రి కెటిఆర్



మొదటి పేజీ తరువాయి

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేగా కంచర్ల భూపాల్‌రెడ్డిని గెలిపించిన పక్షంలో నల్లగొండను దత్తత తీసుకొని రూపురేఖలు మారుస్తానన్న సిఎం కెసిఆర్ ఈ మేరకు జిల్లాకేంద్రమైన నల్లగొండ మున్సిపాల్టీ పట్టణ అభివృద్ధికి వందల కోట్ల నిధులు మంజూరు చేస్తున్నారు. రైతులు ఆకలితో చావద్దని, ఆత్మహత్య చేసుకొని చావాలని నోరు జారిన ఎమ్మెల్యే ఇప్పటికే రూ.1,164 కోట్లతో నల్లగొండ పట్టణంలో సుందరీకరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. తానిచ్చిన హామీల అమలు సక్రమంగా సాగేందుకు సిఎం కెసిఆర్ సిద్ధిపేట కమీషనర్ రమణాచారికి అదనంగా నల్లగొండ మున్సిపాల్టీ కమీషనర్ బాధ్యతలు అప్పగించి పనులు వేగంగా జరిగేలా తరుచు పర్యవేక్షిస్తుండటం విశేషం. ఇప్పటికే పూర్తయిన కొన్ని పనులను గతంలో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. తాజాగా మరో రూ.123.52 కోట్ల పనులు పూర్తికావడంతో వాటి ప్రారంభోత్సవంతోపాటు కొత్తగా మంజూరైన రూ.590 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి కెటిఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి పర్యటన సందర్భంగా మరో రూ.102.74 కోట్ల పనులు మంజూరుకు ప్రతిపాదనలు సమరి ్పంచనున్నారు. నల్లగొండ పట్టణ అభివృద్ధి పనుల్లో సైతం ఎక్కువగా అధికార పార్టీ నేతలకు కాంట్రాక్టులు, కమీషన్లు వచ్చే పనులు, జనాని ్న ఆకర్షించే పై మెరుగులన్నట్లుగా కనిపించే పనులు, మాత్రమే సాగుతున్నాయని విపక్షాలు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి.

**కెటిఆర్ చేయనున్న ప్రారంభోత్సవాలు...శంకుస్థాపనలు...**

మంత్రి కెటిఆర్ ప్రారంభోత్సవం చేయనున్న రూ.123.52 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చర్లపల్లి గ్రామ శివారులో చెరువు పక్కన రూ.3.02 కోట్లతో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును ప్రారంభిస్తారు. మర్రిగూడ జంక్షన్ నుంచి గడియారం సెంటర్ వరకు రూ.118 కోట్లతో నూతనంగా విస్తరించిన రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఫుట్‌పాత్, డ్రైనేజీ పనులు ప్రారంభిస్తారు. రూ.25 లక్షలతో ఆధునీకరించిన సుభాష్ చంద్రబోస్ విగ్రహ జంక్షన్, రూ.81 లక్షలతో ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను, ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రూ.1.16 కోట్లతో నిర్మించిన భవనాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభిస్తారు. రూ.590. 01 కోట్లతో చేపట్టనున్న పనులకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేస్తారు. రూ.139.21 కోట్లతో పానగల్ టా ్యంక్‌బండ్ సుందరీకరణ, కట్టపై సెంట్రల్ లైటింగ్, సైకిల్ ట్రాక్, గ్రీనరీ పనులకు, రూ.30 కోట్లతో నిరి ్మంచే ఎన్‌జి కళాశాల భవనం, రూ.12.25 కోట్లతో నిర్మించే ఆర్అండ్‌బి అతిథిగృహం, సర్కిల్ ఇంజనీర్ కార్యాలయం, రూ.90.61 కోట్లతో నిర్మించే కళాభారతి భవనం, రూ.252.94 కోట్లతో అమృత్ సీ ్రం రెండవ దశ పనులకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేస్తారు.

**ప్రారంభోత్సవ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కంచర్ల...**

అక్టోబర్ 2న పురపాలక మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభమయ్యే అభివృద్ధి పనులను శనివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో 20 ఏళ్లలో జరగని అభివృద్ధి పనులను ఐదేళ్లలో చేసి చూపించామన్నారు. అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని ఎనీ ్జ కళాశాల మైదానంలో జరిగే ప్రగతి నివేదన సభను జయప్రదం చేయాలన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఆర్.వి.కర్ణన్




ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: అక్టోబర్ 2న నల్లగొండ పట్టణములో రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి ఐటి శాఖ మంత్రి కెటి రామారావు పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన ప్రారంభం చేయనున్న దృష్ట్యా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. మర్రిగూడ బైపాస్ జంక్షన్, ఐటి టవర్, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ క్లాక్‌టవర్ వద్ద అభివృద్ధిపనుల శంకుస్థాపన శిలా ఫలకాలు, ఎన్.జి.కళాశాలలో ప్రగతి నివేదన సభ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పార్కింగ్, ట్రాఫిక్, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీస్



అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణాచారి, డిఎస్‌పి.శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ గృహలక్ష్మి ఇండ్లు



ప్రభాతవార్త సూర్యాపేట : గృహలక్ష్మి పథకం కింద సూర్యాపేట నియోజకవర్గంలో పేదలందరికీ ఇండ్లు నిర్మిస్తామని తెలంగాణలో ఇండ్లు లేని వ్యక్తి ఉండకూడదనేదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని ఆత్మకూర్, చివ్వెంల, సూర్యాపేట మండలాలకు చెందిన 1700 మంది మహిళ లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గంలో 7500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన ఉందన్నారు. 2014కు ముందు తాగునీటి సమస్యను ఎదుర్కొన్న సూర్యాపేట ప్రజలు ప్రస్తుతం స్వచ్ఛమైన నీరు తాగుతున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో వైద్యసదుపాయాలు అందుబాటులోకి వచ్చినట్లు వైద్యుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలన్ని మహిళల పేర్లతోనే ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పేదలందరికీ డబుల్‌బెడ్ రూం ఇండ్లు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, సిఇఒ సురేష్‌కుమార్, జడ్‌పిటిసి బిక్షం, సంజీవనాయక్, ఎంపిపిలు రవీందర్‌రెడ్డి, బేబికుమారి, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా చీరల పంపిణీకి చర్యలు తీసుకోవాలి : అధనపు కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చీరల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం అధనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి మహిళకు బతుకమ్మ చీర అందజేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగా జిల్లాలోని హిందూ, ముస్లిం, క్రైస్తవులతో పాటు అన్ని కులాలు, అన్ని మతాల పేదల మహిళలందరికి బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా జిల్లాఓ 5లక్షల 61వేల చీరలు అవసరం కాగా చేనేత జౌళి శాఖ అధికారులు4లక్షల బతుకమ్మ చీరలను జిల్లాకు వచ్చాయని ఆయన తెలిపారు. అట్టి చీరలను శాలిగౌరారం, నాంపల్లి, నిడమనూరు, మిర్యాలగూడ, గోదాములలో స్టోరేజ్ నుండి ఎంపిడివోలు, తహశీల్దార్ సమన్వయంతో గ్రామాలకు తరలించి ప్రభుత్వ భవనంలో స్టోరేజి చేయాలని సూచించారు. ఈమొత్తం బతుకమ్మ చీరల పంపిణీకి ఆర్డీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తరని ఆయన తెలిపారు. లబ్దిదారుల జాబితా తహశీల్దార్‌లకు జిల్లా పౌరసరఫరాల అధికారి పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, చేనేత జౌళిశాఖ ఏడి ద్వారక్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వర్‌రావు, గిరిజన శాఖ అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



సూర్యాపేట, సెప్టెంబర్30 ప్రభాతవార్త; రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డిల పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ ఎస్ వెంకట్రావు పరిశీలించారు. సూర్యాపేట పట్టణంలోని 8 వ వార్డు కుసుమ వారి గూడెంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల గృహాల వద్ద జరుగుతున్న పనులను కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంక జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకటరెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రారంభోత్సవ అనంతరం జరుగు సభకు స్థల పరిశీలన చేశారు. ఈ ప్రాంతాన్ని పూలమాలలతో సుందరీకరణ చేయాలని మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డికి తెలిపారు. అనంతరం వాణిజ్య భవన్ దగ్గరలో గల కమర్షియల్ కాంప్లెక్స్ నందు జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి రేపు సాయంత్రానికి అన్ని సిద్ధం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న ఐటి హబ్, మురుగునీరు శుద్ధి కేంద్రం, శంకుస్థాపన చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వాటర్ సప్లై, దోబిగాట్, రోడ్లు ,డ్రెన్స్ వంటి అభివృద్ధి పథకాలపై అధికారులతో చర్చించారు. 2 తేదీన మంత్రుల పర్యటన సందర్భంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని పనులు, ఏర్పాట్లు రేపు సాయంత్రం కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ యాకూబ్, మున్సిపల్ డి ఇ ప్రసాద్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.